పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీఒక్కరూ మొక్కలునాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు అన్నారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 'స్వచ్ఛత హీ 'సేవ' కార్యక్రమంలో భాగంగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి వీధుల్లో చెత్తా చెదారాన్ని తీసి శుభ్రం చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగుకుమార్, వార్డుసభ్యులు నాగులబాబు, అక్కల రేణుక, ఏఎస్ఎం సామ్రాజం, పర్వతగిరి ఆశ వర్కర్స్, గ్రామ పంచాయతీ సిబంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

జీఓ-142 రద్దుకు గాంధీ విగ్రహానికి ఉద్యోగుల వినతి



నవతెలంగాణ-మట్టెవాడ

వైద్య ఆరోగ్య శాఖలోని జీవో 142 రద్దు చేయాలని వైద్య ఆరోగ్య శాఖలోని డాక్టర్లు, పారామెడికల్ ఉద్యోగుల యూనియన్స్ అసోసియేషన్స్‌ల ఆధ్వర్యంలో ఎర్పడిన జీవో 142 రద్దు పోరాట రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎంజీఎం హాస్పిటల్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిసనన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిప్యూటీ డిఎంఎంహెచ్‌ఓ మాట్లాడుతూ జీవో 142 వైద్య, ఆరోగ్య రంగానికే గొడ్డలిపెట్టులాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూచంద్, యాదనాయక్, మాధవ రెడ్డి, ప్రసాద్,పురుషోత్తం, రవీందర్, మధు సూదన్‌రెడ్డి, కృష్ణార్జునరావు, సోమేశ్వర్, శ్రీనివాస్, జె.సుధాకర్, కిషన్‌నాయక్, దేవ్‌సింగ్, బి శ్రీనివాస్. లవరం, సువార్త, ఉమ్మడి జిల్లా నుండి సభ్యులు పాల్గొన్నారు.

అనంతసాగర్‌లో యువకుడి కిడ్నాప్ కథ సుఖాంతం



- వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి కెనాల్‌లో మృతదేహం లభ్యం
- అక్రమ సంబంధమే బీఆర్ఎస్ నాయకుడి ప్రాణం తీసింది
- హత్య కేసులో నిందితుల కోసం పోలీసుల గాలింపు చర్యలు ముమ్మరం
- పరారీలో ఉన్న నేరస్తులను పట్టుకునేందుకు రంగం సిద్ధం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్‌లో గత రెండు రోజుల క్రితం జరిగిన మడిపల్లి వాసి కిడ్నాప్ కథ సుఖాంతమైంది. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి ఎస్సారెస్పీ కెనాల్‌లో సోమవారం మడిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తుమ్మల రాజు(30) మృతదేహం లభించింది. విషయం తెలిసిన హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తక్షణమే స్పందించి ఎస్సై కందుల అశోక్‌ను పోలీసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని తుమ్మల రాజు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మొదట కిడ్నాప్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు తిరిగి హత్య కేసుగా నమోదుచేసి దర్యాప్తును వేగవంతంచేశారు. మడిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తుమ్మల రాజు హత్యకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరించే పనిలో పడ్డారు. రాజుహత్యకు గల కారణాలతో పాటు హత్య చేసిన నిందితులను గుర్తించేందుకు పోలీసులు రంగంసిద్ధం చేశారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని మడిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయుకుడు తుమ్మల రాజు (30)కు భార్య, పిల్లలున్నారు. రాజు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండలఇంచార్జీగా పార్టీ పటిష్టతకు పనిచేయడమే కాకుండా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, రైతు సేవాసమితి మండల కో-ఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్‌లకు ముఖ్య అనుచరుడిగా మండలంలో మంచిపేరుంది. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న రాజుకు అనంతసాగర్‌కు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే శనివారం రాజు అనంతసాగర్‌లో తనకు అక్రమ సంబంధం ఉందన్న వివాహిత ఇంటిపరిసర ప్రాంతంలోనే తిరుగుతుండగా వివాహిత కుటుంబ సభ్యులు గుర్తించారు. మద్యంమత్తులో ఉన్న రాజు ద్విచక్రవాహనంపై వెలుతుండగా ఇంటి వివాహిత ఇంటి సమీపంలోనే గొడవకు దిగారు. ఈగొడవలో వివాహిత కుటుంబ సభ్యులు రాజును హత్యచేసి ఆటోలో మృతదేహాన్ని రహస్యంగా ఎల్లాపూర్ ఎస్సారెస్పీ కెనాల్‌లో పడేసి నిందితులు పరారైనట్లు స్థానికంగా చర్చనీయాంశమైంది. విషయం తెలిసిన రాజు కుటుంబ సభ్యులు హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు.

బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో సోమవారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి ఎస్సారెస్పీ కె నాల్‌లో రాజు మృతదేహం లభించడంతో పోలీసులు రాజుది హత్య కేసుగా నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. రాజుహత్యకేసులో నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఇదిలా ఉండగా వివాహేతర సంబందమే రాజు హత్యకు దారితీసినట్లు మడిపల్లి, అనంతసాగర్ గ్రామాల్లో చర్చజరుగుతోంది.పోలీసులు ఆ కోణంలో విచారణ జరిపితే తప్పా రాజు హత్యకు దారితీసిన కారణాలు, నిందితుల వివరాలు వెల్లడికావని పలువురు చెప్పుకుంటున్నారు.



సీకేఎంలో స్వచ్ఛహిత కార్యక్రమం

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని సీకేఎం కళాశాలలో సోమవారం స్వచ్ఛహిత సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌సీసీ వరంగల్ గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్‌నంద, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలను పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛహిత సేవాకార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన గ్రామం, పట్టణం స్వచ్ఛతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగాలను అరికట్టవచ్చని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండడం సాధ్యం కాదన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో ఎన్‌సిసి క్యాడెట్లు ముందు ఉండి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ ధర్మారెడ్డి, అనిల్, కెప్టెన్ సతీష్ కుమార్, గోపి, పున్నం చందర్, సునీత, తదితరులు పాల్గొన్నారు.



చింతగట్టు క్యాంపులో యూ టర్న్ ఎత్తివేత

- భారీవాహనాలు ఓఆర్ఆర్‌పైకి ట్రాఫిక్ డైవర్షన్
- ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి
- వాహనదారులకు సూచికల బోర్డు ఏర్పాటు

నవతెలంగాణ-హసన్‌పర్తి


మండలంలోని చింతగట్టు క్యాంపులో ఓఆర్ఆర్ పైకి వెళ్లే భారీ వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని నవతెలంగాణ దినపత్రికలో ప్రచురించిన కథనానికి ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి. రంగనాథ్ ఆదేశాల మేరకు సోమవారం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఆధ్వర్యంలో ఓఆర్ఆర్ పైకి వాహనాల ట్రాఫిక్ డైవర్షన్ కోసం ఏర్పాటు చేశారు. చింతగట్టు క్యాంపులో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ట్రాఫిక్ పోలీసులు సూచిక బోర్డును ఏర్పాటు చేసారు. హైదరాబాద్, ములుగు, భూపాలపట్నం వెళ్లాల్సిన ప్రతివాహనం చింతగట్టు క్యాంపులోని ఓఆర్ఆర్‌పై నుంచే తరలివెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. ఓఆర్ఆర్‌పైకి వెళ్లే వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో చింతగట్టు క్యాంపు వద్ద 'యూ' టర్న్ తీసుకోకుండా కరీంనగర్ నుంచి హైదరాబాద్, ములుగు, భూపాలపట్నం వెళ్లే వాహనాలు ఓఆర్ఆర్‌పై నుంచే వెళ్ళాలని, అలాగే హన్మకొండ నుంచి హైదరాబాద్, ములుగు, భూపాలపట్నం వెళ్లే వాహనాలు ఓఆర్ఆర్ పై నుంచే తరలివెళ్లాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయంగా చింతగట్టు క్యాంపు వద్ద సీఐ సీతారెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది బోర్డు పాతేపనులు చేసి వాహనాల మళ్లించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. దీంతో వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు యుగందర్, మనోజ్‌రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా గృహలక్ష్మి

నవతెలంగాణ-పర్వతగిరి

నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని అమలు చేసి అండగా నిలుస్తుందని గోరు గుట్ట సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్ అన్నారు. మండలంలోని గోరుగుట్ట గ్రామపంచాయతీ లోని జగ్గు తండాలో సోమవారం గహలక్ష్మి లబ్ధిదారులైన భానోత్ బుజ్జి శంకర్ ఇల్లుకు ముగ్గుపోసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో భూక్యా భాస్కర్, అఫ్జల్, భానోత్ దేవేందర్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, వార్డ్ మెంబర్ అజ్మీరా దేవేందర్, జగ్గునాయక్, గుగులోత్ జేత్రం నాయక్, సుందర్ నాయక్, రవినాయక్, వీరన్న నాయక్, శంకర్, హరిలాల్ రెడ్డి, జెన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూతో బాలుడు మృతి



నవతెలంగాణ-డెస్క్

డెంగ్యూతో పోరాడి వారణాసి హర్షంత్ మతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే మండలంలో ని దీక్షకుంట గ్రామానికి చెందిన వారణాసి బిక్ష పతి స్వరూపల చిన్న కుమారుడు హర్షంత్ చె న్నారావుపేట సిద్ధార్థ హైస్కూల్ 6వ తరగతి చదువుతున్నాడు. బాలుడికి జ్వరం రావడంతో తల్లిదండ్రులు ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి అక్కడ వైద్య నిమిత్తం లక్షల ఖర్చు పెట్టారు. చి వరికి ప్రైవేట్ డాక్టర్స్ చేతులెత్తేయగా వరంగల్ ఎంజీఎం తరలించారు. అక్కడ సరిగా వైద్యం అందక .మళ్లీ ప్రైవేట్ హాస్పిటల్ తీసుకెళ్లగా మాక్స్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ హర్షంత్ మరణించాడు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని వెంకటపురానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ లో చేరారు. సర్పంచ్ జి.కుమార్, ఎంపిటిసి అపర్ణ రవీందర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. బర్రె అజయ్, కన్నెబోయిన రాజు, రాళ్లబండి మురళి, ముసుకే సురేష్, ఏడ సాంబరాజు, అబ్బర బోయిన శరత్, కావడి రాకేష్, ఏడ రాజేష్, చింతల కుమార్, జాటోతు వెంకన్నతో పాటు పలువురు బీఆర్ఎస్ లో చేరారు.

నెక్కొండలో భారీ వర్షం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలో సోమవారం సాయంత్రం భారీ వర్షపాతం నమోదయింది. నెక్కొండతో పాటు పరిసర గ్రామాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం పడింది. కొన్ని రోజులుగా వర్షపాతం లేక రైతులు ఆందోళన చెందుతుంటే భారీ వర్షం పాత నమోదు కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. నెక్కొండలో 100 ఎంఎం పైగా వర్షపాతం నమోదైనట్లు అధికారులు అంచనా వేశారు.

విద్య, వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలు జయప్రదం చేయండి

- డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర విద్య వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి పిలుపునిచ్చారు. అక్టోబర్ 15 ,16,17 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్స్ నందు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలు జరగబోతున్నాయని, ఈ మహాసభలకు పెద్ద ఎత్తున రాష్ట్రం నలుమూలల నుండి ఉపాధ్యాయులు తరలిరావాలన్నారు. హనుమకొండలో సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జరిగిన కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి పాల్గొని సభలు విజయవంతం కావడానికి దిశ నిర్దేశం చేశారు. అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ఎం.గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని, ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకుండా, ప్రమోషన్లు అర్థాంతరంగా ఆగిపోయే పరిస్థితులు కల్పించి విద్యా ప్రమాణాలు కుంటుబడడానికి కారణమైందని అన్నారు. గత దశాబ్ద కాలంగా ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యారంగానికి బడ్జెట్లో 10.5 నుండి 6.5 శాతానికి బడ్జెట్ పడిపోయిందని, ఫలితంగా విద్యారంగంలో తిరోగమన ధోరణులు కనిపించడం మొదలైందని తెలియజేశారు.

విద్యారంగం గురించి గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వం ఏనాడు సమీక్ష జరపలేదని, సమస్యలు తెలుసుకోలేదని డిమాండ్ల సాధనకై చేసిన ఉద్యమాల ప్రాతినిధ్యాలను పట్టించుకోకుండా తీరని నిర్లక్ష్యానికి గురిచేసిందని ఇప్పటికైనా నిర్లక్ష్యం విడనాడాలని అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపక జ్వాల సంపాదకులు పి.సుదర్శన్‌రెడ్డి,హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్, టి.సుదర్శనం, ఎ.గోవిందరావు, కె.యాకయ్య,జిల్లా కమిటీ సభ్యులు అశోక్, అంజనీదేవి, సుభాషిణి, నరసింహులు, కొమ్మయ్య,లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు ఎ.సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి, ఉప్పలయ్య, రాంరెడ్డి,జాన్‌నాయక్, మండలాల బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పథకాల అమలు చూపిస్తాం



నవతెలంగాణ-గీసుగొండ

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు, వాటి అమ లుపై ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చే యడం సబబు కాదని ద మ్ముంటే మావెంటరా ఇత ర రాష్ట్రాలలో అమలయ్యే కాంగ్రెస్ పథకాలు చూపి స్తామని ఎమ్మెల్యేకు కాంగ్రె స్ పార్టీ నాయకులు కోము రారెడ్డి సవాల్ విసిరారు. మండలంలోని చంద్రయ్యపల్లిలో పేదలకుఇండ్ల స్థ లాల పత్రాల పంపిణీలో కాంగ్రెస్ పార్టీపై చల్లా చేసి న అనుచిత వ్యాఖ్యలపై స్పందిస్తూ కాంగ్రెస్ నాయ కులు కోనాయిమాకుల వద్ద విలేకరుల సమావేశం ఏ ర్పాటు చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయ కులు చాడ కొమురారెడ్డి మాట్లాడుతూ దేశంలో 5 రాష్ట్రాలలో అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీని విమ ర్శించే స్థాయి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చల్లాకు లేద ని ఎద్దేవచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపుస్వామి, ప్రధాన కార్యదర్శి కూ సం రమేష్, కో-ఆప్షన్ నెంబర్ ఎండి రహీం, సాంబ రెడ్డి, వజ్రరాజు, ఆకుల రుద్ర ప్రసాద్, కందరి సంతో ష్, సుభాష్, జన్నురమేష్, మార్గం వెంకటేశ్వర్లు, విన య్, లడే రాజేశ్వరరావు, ఎండి జావిద్, మండల నరే ష్, ఎండి.పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి కారణమైన వారిని శిక్షించాలి : ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ

కాపుల కనపర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని లోహిత గ్రామంలో అన్‌మెన్ కార్మికుడు పబ్బోజు శ్యామ్ విద్యుత్ ప్రమాదానికి గురై ములుగు రోడ్లోని గార్డెన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని ఈ ప్రమాదానికి కారణమైన వారిని శిక్షించాలని ఎన్పిడీసీఎల్ కంపెనీ గౌరవ అధ్యక్షుడు జి.ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కంపెనీ అన్ మెన్ కార్మికులు అగ్రిమెంట్ ప్రకారం కార్మికులు పోలు ఎక్కించడం చేయవద్దని అన్ మెన్ కార్మికులు దీనివల్ల ఇలాంటి ప్రమాదాలకు గురవుతున్నారని ఇటీవల సిఎండి కార్యాలయం ముందు హనుమాన్ కార్మికులు తమ గోడు వెళ్లబోసుకున్నారని అన్నారు. రోజువారిగా మేము చేస్తున్నది హై స్కేల్ పని కాదని మాకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని అధికారులను అడగడం జరిగిందని తెలిపారు. అధికారులు మీరు చేస్తున్నది స్కిల్ పనికాదని ఇటీవల సెమీస్కిల్ వేతనాలు పెంచడం జరిగిందని కంపెనీ పరిధిలో మొత్తం ఎక్కడకూడా అగ్రిమెంట్ ప్రకారం కాకుండా అధికారులు స్కిల్ పనులు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా స్కిల్ పనులు చేయడం వల్ల, సుమారు 50నుంచి 60మంది ఇలాంటి ప్రమాదాలకులోనై మరణించారని ఇప్పటివరకు మరణించిన కార్మికులకు ఒక్కరు కూడా ఉద్యోగం ఇవ్వలేదని కనీసంనష్టపరిహారం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వీళ్లు పనిచేస్తున్న పనికి స్కిల్ వేతనం ఇవ్వడం న్యాయం అయింది కాదు వీరికి హై స్కేల్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురి అయిన పబ్బోజు శ్యామ్ కు వైద్య ఖర్చులు యాజమాన్యం భరించాలని ప్రమాదా నికి కారణమైన వారిని శిక్షించాలని శ్యామ్ కోలుకునే వరకు అతనికి వేతనం చెల్లించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ వరంగల్ సర్కిల్ అ ధ్యక్షులు, లాడే శ్రీనివాస్, కార్యదర్శి పూర్ణచారి తదిత రులు పాల్గొన్నారు.

గ్రామసభలో గలాటా - ఇరకాటంలో అధికారులు

- పందులతో గ్రామంలో అనారోగ్యాలకు గురవుతున్నాం
- అధికారులను గ్రామసభలో నిలదీసిన గ్రామస్తులు



నవతెలంగాణ-ఆత్మకూర్

దర్గాగా ఇండ్లలో తిరుగుతున్న పందులను ఎందుకు పట్టించుకోవడంలేదని అధికారులను నిలదీసిన గ్రామస్తులు సమాధానం చెప్పలేక నీళ్లు మింగారు. సోమవారం ఆత్మకూరు గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ప్రజా ప్రతినిధులు, అధికారులు నివాళులర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహిస్తున్న క్రమంలోనే ఇండ్లలోనికి పందులు వచ్చి మహిళల మీద దాడులు చేస్తున్నా, దుర్వాసనతో అనారోగ్యలబారిన పడుతున్న కూడా ఎందుకు పట్టించుకోవడం లేదని అధికారులను మహిళలు నిలదీశారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న సర్పంచ్‌పై అక్రమ కేసులు పెట్టేందుకు ముందుంటారు గానీ ప్రజా సమస్యలు పట్టించుకోరాని గ్రామస్తులు ఎంపీఓ చేతన్ రెడ్డిని నిలదీయడంతో సమాధానం చెప్పలేక అధికారులు నీళ్లు మింగారు. పందుల సమస్య గ్రామంలో లేకుండా చేస్తామని ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. గత నాలుగేళ్ల నుండి దళితులకు ఇచ్చిన ప్రభుత్వ భూమిలోదర్గాగా పందుల గుడిసె వేసుకొని పందుల పెంపకాన్ని కొనసాగిస్తున్న దుగ్యాల రమేష్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆ భూమిని దళితులకే ఇప్పించాలని ఎంపీఓ కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దళితుల భూమి దళితులకు రాకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని దళిత సంఘం నేత తనువుల సందీప్ హెచ్చరించారు.



రక్తదానాన్ని మించిన దానం లేదు

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాదితుల ప్రాణ రక్షణలో రక్తదానాన్ని మించిన దానం మరొకటి లేదని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో భారత జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాగ్రామీణాభివృద్ధి అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ, విద్యవైద్య, రెవెన్యూ, వ్యవసాయ, ఐకేపీ శాఖల సి బ్బంది రక్తదానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునితరాజు, జెడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, అడిషనల్‌డీఎంహెచ్‌ఓ డాక్టర్ మదన్ మోహన్, ఎన్‌సీడీ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఉమశ్రీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, ఎంపీడీఓ రామక్రిష్ణ, ఎంపీఓ రవిబాబు, ఏపీఓ విజయలక్ష్మీ, ఏపీఎం ఆకుల ప్రభాకర్, పీఆర్ ఏఈ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ సునిల్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు

నారాయణ నగర్ కాలనీలో సెల్ టవర్‌ను ఎత్తివేయాలని కాలనీవాసుల వినతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు నారాయణ నగర్ కాలనీలో సెల్‌టవర్ నిర్మాణ పనులను నిలిపివేసి జనావాసాలకు దూరంగా నిర్మించుకోవాలని కాలనీవాసులు వరంగల్ నగర మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గ్రేటర్ 1వడివిజన్ నారాయణ నగర్ ఎర్రగట్టుగుట్ట జనావాసాల మధ్య వి.చంద్రశేఖర్ ఇంటిపై అక్రమంగా సెల్ టవర్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సెల్ టవర్ రేడియేషన్ ప్రభావం వల్ల కాలనీవాసులు అనారోగ్యం పాలు కావడమేకాకుండా మెదడుపై తీవ్ర ప్రభావం ఏర్పడి మానసిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. కాలనీలో జనావాస ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేసి, కంపెనీ అనుమతులను రద్దు చేసి కాలనీవాసుల ఆరోగ్య సమస్యలకు విఘాతం కలగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను కలిసిన వారిలో కాలనీఅధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సలహాదారుల మధుసూదన్, కాలనీ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు హనుమారెడ్డి, అశోక్‌రెడ్డి, సదానందం, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, చేరాలు, రమేష్ తదితరులున్నారు.

ఫొటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కమలాపూర్

కమలాపూర్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విడపు ప్రతాప్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అక్టోబర్ 6,7,8 తేదీల్లో జరిగే ఫొటో ఎక్స్‌పో స్టర్ ఆవిష్కరణ ముఖ్యఅతిథిగా కమలాపూర్ ఎస్ఐ కర్ణాకర్ సోమవారం ఆవిష్కరించారు. అక్కడ జరిగే ఎగ్జిబిషన్‌లో ఫోటో-వీడియోగ్రాఫర్స్ అందరూ పాల్గొని అక్కడికి వచ్చే వివిధ కంపెనీల నూతన టెక్నాలజీని వినియోగించు కోవాలని విడపు ప్రతాప్ తెలిపారు. ఉపాధ్యక్షులు సిందె ఆనందరావు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి ప్రకాష్, సహాయ కార్యదర్శి కొలిపాక రాజేందర్, కోసరి రాముర్తి, తౌటం కర్ణాకర్, గోపగాని రాజు,వేముల రమేష్ , సందీప్, రాజమౌళి,నరేష్, శ్రీధర్, రాంచందర్, సాయి, రాకేష్ రాజు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఔదార్యాన్ని చాటుకున్న బాల్యమిత్రులు



నవతెలంగాణ-ఆత్మకూర్

చిన్ననాటి నుంచి కలిసిమెలిసి చదువుకున్న బాల్యమిత్రుడు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మిత్రులు ఆర్థిక సాయం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆత్మకూరు సోమవారం మండల కేంద్రానికి చెందిన పూజారి రాములు గుండెపోటుతో మరణించారు. 1987-88 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఏరుకొండ మధుకర్, మార్త రవి, మూల ప్రసాద్, బి.రాజేందర్, ఆర్.ప్రకాష్‌రెడ్డి, సిహెచ్.ప్రభాకర్, బి.కుమారస్వామిలు బాల్య మిత్రులు కుటుంబాన్ని పరామర్శించి రూ.30 వేల నగదు అందజేశారు.

మహోత్ముడికి మంత్రి ఎర్రబెల్లి, చీఫ్‌విప్ దాస్యం ఘన నివాళి



నవతెలంగాణ-హనుమకొండ

జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్ లోని గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

దళిత హక్కుల రక్షణకు కుల వివక్ష పోరాట సమితి కృషి



నవతెలంగాణ-హన్మకొండ

దళితుల హక్కులు, చట్టాలను కాపాడటానికి కులవివక్ష పోరాట సమితి కృషి చేస్తుందని కులవివక్ష పోరాట సమితి (కేవీపీఎస్) హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ అన్నారు. కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద జిల్లా అధ్యక్షులు ఒరుగంటి సాంబయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంద సంపత్ జెండా అవిష్కరణ చేసి, మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఏర్పడి, అప్పటి నుండి ఇప్పటికీ 25 ఏళ్లుగా ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకై, దళిత, గిరిజన, బలహీన వర్గాల త దితరులపై కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, సమానత్వం, సామాజిక, ఉద్యమాల ఆశయాలను కొనసాగుస్తుందన్నారు. దళిత, బడుగు, పీడిత వర్గాల, ఐక్యతకై కులాంతర, వివాహాలను, ప్రోత్సహిస్తూ కుల వివక్ష, కుల వ్యవస్థ, నిర్మూలించాలనుకునే ఏ కులంలో పుట్టినవారైనా సంఘంలో పని చేయవచ్చని అలాగే ఏ రాజకీయపార్టీకి చెందిన వారైనా సంఘం ఆశయ సాధన కోసం పని చేయవచ్చునన్నారు. గత 25 సంవత్సరాల్లో అనేక రకాల విజయాలను సాధించింది ఎస్సీ, ఎస్టీ, పున్నయ కమిషన్342 జీవో ప్రకారం 100 యూనిట్ల ఉచిత విద్యుత్ కరెంటు, 12 జీవో ప్రకారం కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రూ.2.50 లక్షలు, 32 జీవో ప్రకారం స్మశాన వాటికలకి రెండు ఎకరాల భూమిని కేటాయించాలని అలాగే మహిళలపై లైంగిక, వేధింపులు కేంద్ర ,రాష్ట్ర, ప్రభుత్వాలు సంక్షేమ, పథకాల అమలుకోసమై కులం, మతం పేరుతో ప్రేమ వివాహాలు చేసుకున్న వారిపై కులదూహంకార హత్యలు వాటికి వ్యతిరేకంగా ఆర్థిక, సమానత్వం, కులసమానత్వం కాపాడాలని లక్ష్యంతో దేవాలయాల, ప్రవేశాలు దళితపేటలో అభివృద్ధి,బడ్జెట్ కేటాయింపుల్లో అలాగే అనునిత్యం, దళితులపై జరుగుతున్న, అకత్యాలను ఎండగడుతూ 25 ఏళ్లుగా అలుపెరుగని పోరాటాన్ని చేస్తుందన్నారు. అక్టోబర్ 2 నుంచి 9వరకు జరిగే కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా జిల్లాలోని 14మండలాల్లో జెండా ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన ప్రజాస్వామ్యంలో ప్రతి మనిషికి తన స్వేచ్ఛని చెప్పుకునే హక్కు ఉందని అలాగే అక్కడక్కడ జీపీల నుండి కార్యకర్తలకి ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని అలాంటివి జరగకుండా జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులతో పాటు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమరస్వామి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, గిరిజన సంగము జిల్లా అధ్యక్షులు పల్లకొండ శ్రీకాంత్, లతో పాటు కేవీపీఎస్ జిల్లా నాయకులు కావ్య శ్రీ, దూడపాక రాజేందర్, అర్షం రాంభి, బొట్ల సారంగాపనీ, రెనుకుంట్ల చందర్, ప్రభాకర్, సుమన్, భారత, జెడా రమేష్, సంపత్, రాజు, కర్నకర్, శ్రీను, శ్రీను, ప్రవళిక, సుకర్ష, నవ్య, సరితా, తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులను సాధించుకుందాం : ఐద్వా



నవతెలంగాణ-హన్మకొండ

ఐద్వా ఆధ్వర్యంలో అక్టోబర్ 5 వ తేదీన ఢిల్లీలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయండంటూ హన్మకొండ జిల్లా ప్రచార జాతాను ర్యాలీగా నిర్వహించారు. ఈ జాతా కార్యక్రమానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్.జయశ్రీ ఆధ్వర్యంలో హన్మకొండ నార్త్ మండలం, రింగ్ రోడ్ ఏరియా, కాజీపేట మండలంలో జాతా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.దీప మాట్లాడుతూ అక్టోబర్ 5న ఛలో ఢిల్లీ ప్రదర్శనను జయప్రదం చేయాడని పిలుపునిచ్చారు. మహిళా హక్కుల రక్షణ, భరోసా, ఆహార భద్రత కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల నియంత్రించాలి. కేరళ, తమిళనాడు రాష్ట్రంలో వలె 14రకాల సరుకులను అందించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఐద్వాగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు రామతారా, మండల కమిటీ సభ్యులు స్వప్న, అనూష, విజయ మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వాణిజ్య గ్యాస్ సిలెండర్ ధర పెంపుతో భారం

- సీపీఎం సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-హన్మకొండ

వాణిజ్య గ్యాస్ సిలిండర్లపై బీజేపీ ప్రభుత్వం మరోసారి భారీగా రూ.209లు పెంచిందని హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ మండిపడ్డారు. సోమవారం రాంనగర్ సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం హన్మకొండ సౌత్ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలతో ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరో భారం మోపిందన్నారు. వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను భారీగా పెంచిందన్నారు. కమర్షియల్ సిలిండర్ ధరలను గతకొన్ని నెలలుగా రూ.10-20ల మేర తగ్గిస్తూ వస్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఒక్కసారిగా రూ.209లు పెంచిందన్నారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజాఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, అలకుంట్లమల్లయ్య, జెడా రమేష్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల మాయ మాటలు నమ్మవద్దు

నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రజలను పథకాల పేరుతో మాయ చెప్పి ఓట్లను పొందేందుకు బిఆర్ఎస్ నేతలు దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి,డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని మాయ మాటలు చెప్పుతారు వారి మాటలు నమ్మి మళ్ళీ ఓట్లు వేస్తే గోసపడుతామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయచందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం, లింగమడుగుపల్లి గ్రామాలలో బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ముఖ్య కూడల వద్ద మాట్లాడుతూ టిఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మితే మోసపోతాం, ఐదు సంవత్సరాలు గోసపడుతామన్నారు. గత ఎన్నికల ముందు ఇంటికో ఉద్యోగం, ఉపాధి అవకాశాలు, అనేక సంక్షేమ పథకాల అందిస్తామని మాయ మాటలు చెప్పారు అది నమ్మిన ప్రజలుఓట్లు వేస్తే అందలమెక్కి రాష్ట్రాన్ని రాబందుల్లాగా దోచుకతింటున్నారని పెసర విజయ చందర్ రెడ్డి మండిపడ్డారు. పరకాల నియోజకవర్గంలో కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోటే గ్రామాలు అభివృద్ధి చెందాయి తప్ప రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు చిల్లిగవ్వ ఇవ్వలేదన్నారు. ఈ సమావేశంలో ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, శ్రవణ్ కుమార్, గట్టు వేణు, మోలుగురి శ్రీనివాస్, వెల్దే సదానందం, వజ్ర రవికుమార్, కొమ్ముల భద్రయ్య, మాదిరెడ్డి సురేందర్, బత్తిని వీరస్వామి, వేముల సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలు హాస్యాస్పదం

నవతెలంగాణ-శాయంపేట

అంబులెన్స్ కేటాయించాలని ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లగా అంబులెన్స్ కొనివ్వడం పెద్ద సమస్య కాదని, డ్రైవర్ కు జీతాలు ఎట్లా, డీజిల్ ఖర్చులు ఎవరు భరిస్తారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని దళిత సంఘాల నాయకులు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం ముందు దళిత సంఘాల నాయకులు మారపల్లి క్రాంతికుమార్, మందసురేష్, మగ్గం సుమన్, నాగుల పవన్ కళ్యాణ్, నాలికప్రతాప్, ప్రసాద్ మాట్లాడుతూ మండలానికి అంబులెన్స్ లేకపోవడంతో నిరుపేదల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పాలకుల దష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందిస్తే జీతాలు తీసుకోకుండా మండల ప్రజలకు ఉచిత సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తక్షణమే మండలా నికి అంబులెన్స్ కేటాయించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు.

55వ డివిజన్‌లో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

55వ డివిజన్ భీమారం గ్రామానికి చెందిన సుమారు 50 మంది రజకులు కార్పొరేటర్ రజిత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే నేడు ప్రతీ గడపగడపకు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో సదానందం, గట్టికొప్పుల నవీన్, మాదారపు వెంకట్రాములు, లక్ష్మి, రమ, సురేష్, లత, చందనగిరి రోహిత్, పున్నం కోమల, మహేష్, శ్రీహర్ష సురేష్, పాలడుగుల స్వామి, సుజాత, హరీష్, సుష్మిత, పున్నం బాబు, రజిత, రష్మిత, శివ, కేసరాజు శ్రీను, హారిక, మౌనిక, అనసూర్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో దివిజన అధ్యక్షులు అట్టికం రవీందర్, గ్రామ అధ్యక్షులు రాయికంటి సురేష్ కుమార్, రాయికంటి సుధాకర్, దివిజన్ మహిళా అధ్యాక్షులు గడ్డం భాగ్యలక్ష్మి, భగత్, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రూ.900 కోట్లతో గిరిజన యూనివర్సిటీ

నవతెలంగాణ-ఆత్మకూర్

సమ్మక్క సారలమ్మ వనదేవతల చరిత్రను భారతదేశానికి తెలియజేయడం కోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 900 కోట్లతో గిరిజన విశ్వవిద్యాలయం నిర్మిస్తున్నారని బిజెపి పరకాల ఇన్చార్జి విజయచందర్ రెడ్డి కొనియాడారు. సోమవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా అంటే కేవలం గిరిజన గడ్డ మాత్రమే కాదు. తెలంగాణకే గిరిగీసి కొట్లాడే విప్లవాల గడ్డ అని అన్నారు.ములుగు జిల్లాలో భారతదేశ ప్రజల ఆరాధ్య దైవం సమ్మక్క సారలమ్మ పేరు మీద కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

సమస్యలపై జర్నలిస్టుల నిరసన ప్రదర్శన : మంత్రి, చీఫ్‌విప్ సంఘీభావం



నవతెలంగాణ-హనుమకొండ

జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) హనుమకొండ జిల్లా శాఖఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేసి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు రైల్వేపాస్‌లను పునరుద్ధరించాలని, ఇల్లు, ఇళ్ల స్థలాలు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నిరసన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ తదితరులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మంత్రి, చీఫ్ విప్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మదు, జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, మాజీ అధ్యక్షులు పిన్నా శివకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నల్లాలబుచ్చిరెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు డాక్టర్ పి.విష్ణు వర్దన్, సోమిడి అంజన్‌రావు, ఎండీ నయీం, నాయకులు బరిగెల భాస్కర్, బండి పర్వతాలు, వంగ రమేష్ యాదవ్, పులి కంటి రాజేందర్,దండు మోహన్, ఖాదర్ పాషా, ఎండి ఉస్మాన్,తాండూరిగోపి, శాగంటి శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

మత్స్యకారులు సంఘటితంగా నిలదీయాలి : టీఎంకేఎంకేఎస్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

మత్స్యకారులు చట్టసభల్లో సీట్లు పొందేలా, బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా సంఘటితంగా అన్ని రాజకీయ పార్టీలను నిలదీయాలని టీఎంకేఎంకేఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం ఓల్డ్ బస్సు డిపో, డబ్బాల చేపల అడ్డాల వద్ద తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 3న జరుగు ఛలో హైదరాబాద్ మత్స్య భవన్, వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నిమ్మల విజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మత్స్యకారులందరూ సంఘటితంగా చట్టసభల్లో సీట్లు పొందే విధంగా, బడ్జెట్లో నిధులు కేటాయించే విధంగా అన్ని రాజకీయ పార్టీలను నిలదీయాలని, కలిసి ఉద్యమాలు చేయాలని ఇందుకోసం అక్టోబర్ 3న మత్స్యకారుల సమస్యలపై ఛలో మత్స్యభవన్‌ను మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పెద్దసంఖ్యలో జిల్లాలోని మత్స్యకారులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మత్స్య పరిశ్రమ అభివద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి రాబోయే ప్రతి బడ్జెట్లో రూ.5వేలకోట్లు కేటాయించి ఖర్చు చేస్తామని హామీ ఇస్తూ అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. మత్స్యకారుల సంక్షేమం కోసం, మత్స్యకారుల సమస్యల సాధన కోసం రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఎంకేఎంకేఎస్ ఓల్డ్ బస్సు డిపో, డబ్బాల చేపల అడ్డా నాయకులు చిరుత శ్రీలత, పోలు పద్మ, జంగిడి రాజిత, వనమాల, ముప్పారం ధనలక్ష్మి, గుండె పద్మ, సంగినేని స్వప్న, జల్లి వనమాల, జక్ర శిరీష, మౌటం రామ, దాసరి రాజేశ్వరి, పెద్దమ్మలా మంజుల, బండి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాల పెంపుదలకై నేడు ఛలో హైదరాబాద్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గత నెల రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికుల కనీస వేతనం రూ.21వేలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, రెండవ పీఆర్సీ పారిశుధ్య కార్మికులకు వర్తింప చేయాలని, డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త దశల వారి కార్యక్రమంలో భాగంగా ఈనెల 3న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఉదయం 11గంటలకు మహాధర్నా కార్యక్రమం జరుగుతుంది. మున్సిపల్ కార్మికుల మహాధర్నా కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు వేలాదిగా పాల్గొని, జయప్రదం చేయాలని, పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జరుగుతున్న ఈ మహా ధర్నాకి పెద్దఎత్తున తరలిరావాలని, హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి, దశల వారి కార్యక్రమాలను జయప్రదం చేసి, ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి నేడు పెద్దఎత్తున తరలి రావడానికి పారిశుధ్య కార్మికులు సంసిద్ధమవుతున్నారు. అందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం హనుమకొండ ఎల్‌బిసి సర్కిల్లో పారిశుధ్య కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా తెలంగాణ మున్సిపల్ కార్మి కులు తమకు కనీస వేతనాలు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా 21,000 కనీస వేతనాలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని కార్మికుల పోరాడుతుంటే కార్మికుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మున్సిపల్ కార్మికుల పట్ల చులకన భావం వ్యక్తం చేస్తూ అవమానపరుస్తూ తీవ్ర దోపిడీకి గురిచేస్తున్నారనిటీ. ఉప్పలయ్య విమర్శించారు.ఇప్పటికైనా వెంటనే స్పందించి ఈ రాష్ట్రంలో అత్యంత ఎక్కువ చాకిరీ చేస్తూ, అతి తక్కువ జీతం తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ పరిస్థితి కార్మికుల వేతనాలు పెంచకుంటే, రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ కార్మికుల ప్రతాపాన్ని చవిచూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, మల్లయ్య, శ్రీలత, స్వర్ణలత పాల్గొనడం జరిగింది.

కామ్రేడ్ నల్ల నరసింహులు చిత్రపటం వద్ద మంత్రి ఎర్రబెల్లి నివాళి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ నరసింహులు జయంతి సందర్భంగా సోమవారం హన్మకొండ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ నల్ల నరసింహులు 1926 అక్టోబర్ 2న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండిలో జన్మించారు. ప్రజలకు జరుగుతున్న అవమానల పై తిరగబడ్డ నరసింహులు ఉద్యమ బాట పట్టారు అన్నారు. విస్నూర్ రామచంద్రారెడ్డిని, తల్లి జానమ్మకు ఉద్యమం ద్వారా ముచ్చేమటలు పట్టించిన యోధుడు నల్ల నర్సింహులు, తనను అనేకమార్లు జైలులో వేసిన తన పోరాటాని వీడని మహనీయులు నల్ల పులిగా పేరుగాంచారు. నల్ల నరసింహులు చేసింది వ్యక్తుల పోరాటం కాదు, వర్గ పోరాటం ఆయన త్యాగాలు యావత్ తెలంగాణ ప్రజలందరు మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జనగాని అశ్వంత్‌కుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖలోని సాంకేతిక సమాచార వ్యవస్థలో పని చేస్తున్న ఈ- పంచాయతీ ఆపరేటర్లు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జనగాని అశ్వంత్‌కుమార్ విమర్శించారు. సోమవారం ఈ పంచాయతీ ఆపరేటర్లు హనుమకొండ చౌరస్తా నుండి పబ్లిక్ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని దశాబ్దాల కాలంగా విధులు నిర్వహిస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేకపోగా, కనీస వేతనం అమలు చేయకపోవడంతో శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలని, మహిళా ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని , ఉద్యోగులందరికీ ఆరోగ్యబీమా కల్పించాలని, ఉద్యోగుల్లో ఎవరైనా మరణిస్తే వారి కటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగవకాశం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్ని వసతులు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భయ్యాగాని సురేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు కుంభం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



13వ రోజు కొనసాగిన మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



నవతెలంగాణ-హన్మకొండ

గాంధీజీ కలలు కన్న సమాజంలో మధ్యాహ్న మధ్యాహ్న భోజన కార్మికులు వెట్టిచాకిరి చేస్తూ వంటకార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల 13వ రోజు సమ్మె సందర్భంగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీ విగ్రహం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు ఈ సమావేశానికి అధ్యక్షతగా దర్మల రామ్మూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథి గా విచ్చేసిన తోట బిక్షపతి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వారి హక్కులను హరించి వేస్తూ వారికి ఇవ్వాల్సిన జిల్లాలకు ఉన్న బకాయి బిల్లులు వెంటనే మంజూరు చెల్లించాలని. పెంచిన వేతనాలను తక్షణమే అమలు చేయాలని, నిత్యావసర వస్తువులను, గ్యాస్,కోడిగుడ్లను ప్రభుత్వమే ఇవ్వాలని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అక్రమ తొలగింపులను ఆపాలని ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించే వరకు ఈ పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గడ్డం లలిత, బొంకూరి ఐలయ్య, పూజారి అమృతయ్య, వాస్కుల ఇందిరా దామెర కవిత, వైనాల విజయ, లాగా విజయ, మాలోతు రాజమ్మ, జన్నుగాని లక్ష్మి, మామిడి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ప్రకాష్‌రెడ్డికి విద్యుత్ అధికారుల సన్మానం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డిని సోమవారం విద్యుత్ శాఖ అధికారులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.కోట్ల 25 లక్షల నిధులు మంజూరు కాగా, సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, త్వరితగతిన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని అత్యంత ఆధునిక హంగులతో పూర్తి చేయించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించిన సర్పంచ్ ప్రకాష్ రెడ్డిని విద్యుత్ శాఖ ఆపరేషన్ డి ఈ సామ్యానాయక్, కన్స్ట్రక్షన్ డిఇ ఆనంద్, ఆపరేషన్, సివిల్ ఏడీఈ లు దేవేందర్ నాయక్, హుస్సేన్, ఏఈలు అనిల్, రాజ్ కుమార్, లైన్మెన్ మంద సంతోష్, జేఎల్ఎం శ్రీకాంత్‌లు సత్కరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మా ట్లాడుతూ ప్రజల ఉపయోగం కోసం తన వంతు విధి నిర్వహణ చేపట్టానని ప్రకాష్ రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
3
మంగళవారం | అక్టోబర్ 03, 2023 | www.navatelangana.com

స్వామినాథులకు నివాళులర్పించిన రైతు సంఘం సభ్యులు

నవతెలంగాణ-జఫర్‌గడ్



రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఎస్ స్వామినాథన్‌కు మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామి నాథ్ సిఫార్సులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నక్క యాకయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కాట సుధాకర్, యాక నాదం, సుదర్శన్, ఎల్లయ్య, మల్లయ్య ,లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని తీగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోమవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్వర్యంలో మొగుళ్ళ మధుగౌడ్, చెన్నూరి అనిల్ కుమార్, రేగుల వెంకటేష్, బాలగాని ఆంజనేయులు గౌడ్, నీలారపు వెంకటయ్య, కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకే ప్రజలు సంసిద్ధులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతు కుమార్స్వామి, ప్రధాన కార్యదర్శి మొగుళ్ళ వీరాంజనేయులు గౌడ్, బైకాని శ్రీనివాస్ యాదవ్, బత్తుల కుమార్, చెన్నూరి సుధాకర్ పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, కౌన్సిలర్లు ముస్త్యాల చందర్. లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, నాయకులు మోటె శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి తదితరులు మాట్లాడుతూ గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం కోసం రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పారుపెల్లి ప్రభాకర్, సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, జాయ మల్లేష్, కడారు ప్రవీణ్, బిర్రు సత్యనారాయణ, దాసరి క్రాంతి తదతరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ కార్యాలయంలో...

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో టిపిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్‌సాన్‌పల్లి లింగజీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి నోముల రాజు గౌడ్, నాయకులు కృష్ణ స్వామి, సలేంద్రి శ్రీనివాస్, సుల్తాన్ గోవింద్ రెడ్డి, మహేశ్వరం శ్రీనివాస్ పాల్గొన్నారు.



వీవర్స్ కాలనీలో...

పట్టణంలోని వీవర్స్ కాలనీలో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం పూర్వ చైర్మెన్ శ్రీరాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన కృషిని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బొంతపల్లి నాగరాజు, ఎనగందుల ఉప్పలయ్య, వెంకటేష్, బిర్రు సత్యనారాయణ, గుమ్మడవెల్లి సత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో...

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణ కళామందిర్ కూడలిలోని గాంధీ విగ్రహానికి ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి శిరీష రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల నాయకులు నరేష్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ లింగాలఘణపురం మండలం శాఖ అధ్యక్షులు ధీరజ్, గౌస్ ప్రెసిడెంట్ కార్తీక్, నాయకులు బన్ని, వేణు, అభి, వినయ్, యశ్వంత్, ఈశ్వర్, నాని, నందు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...

జఫర్‌గడ్ : మనదేశానికే కాక ప్రపంచ దేశాలకు గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు అంచూరి యుగంధర్ పేర్కొన్నారు. మహాత్మాగాంధి 154 జయంతి వేడుకలను జఫర్‌గడ్ ఆర్యవైశ్య సంఘం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవాళి ఉజ్వల భవిష్యత్తు కోసం గాంధీజీ అనుసరించిన మార్గమే శిరోధార్యమన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో దాంశెట్టి రామయ్య,ఇమ్మడి అశోక్, గందె సోమన్న, దొడ్డ రాజ్ కుమార్, బెలిదె హరిశంకర్, అంచూరి శరత్, దాంశెట్టి ప్రసాద్, పట్వారి వేణు,బజ్జూరి సుధీర్, సంతోష్, తాటిపెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.





మండల కాంగ్రెస్ అధ్వర్యంలో ...

లింగాలఘనపురం : మండలం కేంద్రంలోగాంధీ విగ్రహానికి గాంధీ జయంతి పురస్కరించుకొని పూలమాల వేసి కాంగ్రెస్ మండల కమిటీ బృందం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, కళ్లెం పీఏసీఎస్ డైరెక్టర్ ఎలా మూర్తి, సర్పంచ్ సాదం విజయమనోహర్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి,నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బస్వాగనీ అనిల్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు చిటకొరు సంపత్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ నీల మోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుట్ రెడ్డి రాజ రవీందర్ రెడ్డి, బూరుగు మహర్షి,నాగభూషణం, రాజశేఖర్, యాదగిరి, సత్తయ్య, యాదగిరి, ఎలా ఆంజనేయులు, వంగ ఉప్పలయ్య, కళ్లెం గ్రామశాఖ శ్రీనివాస్ శ్రీదర్ రెడ్డి, యూత్ నాయకులు, అజయ్, ప్రకాష్, సురేందర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలి : యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నిజాం నవాబుల తూటాలకు బలైన తెలంగాణ యోధుడు, తెలంగాణ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు పాలకుర్తిలో స్థలాన్ని కేటాయించాలని పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావుకు యాదవ సంఘం నాయకులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు సలేంద్ర సోమన్న, బెల్లి యుగంధర్లు మాట్లాడుతూ ఎక్కడికి దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటుకు పాలకుర్తి పోలీస్ స్టేషన్ నందుగల డివైడర్ వద్ద అనుమతి ఇవ్వాలని కోరామని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన దొడ్డి కొమురయ్య విగ్రహం పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి సర్వర్ ఖాన్, గ్రామ కో ఆప్షన్ సభ్యురాలు సలేంద్ర రమ, వార్డు సభ్యులు బెల్లి అనిత, గాదపాక ఎల్లయ్య, రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ కత్తుల యాకయ్య, బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడిరాజుల సాంబయ్య, ఎడవెల్లి సోము, పెనుగొండ రమేష్, కడుదుల కర్ణాకర్ రెడ్డి, మూల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు,

మంత్రి ఎర్రబెల్లి సహకారంతో పాలకుర్తి అభివృద్ధి...

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతోనే పాలకుర్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని సర్పంచ్ వీరమనేని యాకాంతరావు అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో యాకాంతరావు మాట్లాడుతూ టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా పాలకుర్తిని మంత్రి ఎర్రబెల్లి అభివృద్ధి చేశాడని తెలిపారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంతో పాటు తొలి తెలుగు విప్లవ కవి పాల్కురికి సోమనాథుని విగ్రహ ఏర్పాటుతోపాటు, ఆడిటోరియం, కళ్యాణ మండపం నిర్మించి, పాలకుర్తి ప్రాంతాన్ని అభివృద్ధిలో పరుగులు తీస్తున్నాడని తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడవెల్లి పురుషోత్తం, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి సర్వర్ ఖాన్, గ్రామ కో ఆప్షన్ సభ్యురాలు సలేంద్ర రమ, వార్డు సభ్యులు బెల్లి అనిత-యుగేందర్, గాదపాక మంగమ్మ-యాదగిరి, గాదపాక ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య, ఎడవెల్లి సోము, కడుదుల కర్ణాకర్ రెడ్డి, పెనుగొండ రమేష్, మూల వెంకటేశ్వర్లు, తమ్మి రాంబాబు, కత్తుల యాకయ్య, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వరరావు, సభ్యులు రాపాక విజయ్, ఎండి అబ్బా సాలి, చారగొండ్ల ప్రసాద్, బోనగిరి కృష్ణమూర్తి, బజ్జూరి వేణు, చీదర జగదీష్, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మల్టీ జోన్-2లో పదోన్నతులు, బదిలీల ప్రక్రియను పునర్‌ప్రారభించాలి

- టీఎస్ యూటీఎఫ్ జనగామ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్

నవతెలంగాణ-జఫర్‌గడ్

మల్టీ జోన్ రెండులో నిలిచిపోయిన జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పునఃప్రారంభించాలని, అర్హతగల స్కూల్ అసిస్టెంట్లకు హెచ్ఎం పదోన్నతులు కల్పించిన తదుపరి స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు నిర్వహించాలని టిఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు విద్యాశాఖలో పెనుసంక్షోభాన్ని సృష్టించాయన్నారు.

బదిలీల ప్రక్రియను పునర్‌ప్రారంభించాలి

నవతెలంగాణ-జనగామ



మల్టీ జోన్ 2 లో పదోన్నతులు బదిలీల ప్రక్రియను పునఃప్రారంభిచాలి అని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్య క్షులు చంద్రశేఖర్ రావు డి మాండ్ చేశారు.సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోజరిగిన టీఎస్ యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూసిన బదిలీలు, పదోన్నతులు కోర్ట్ తీర్పు కారణంగా మల్టీ జోన్ రెండులో నిలిచిపోయిన జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. అర్హతగల స్కూల్ అసిస్టెంట్లకు హెచ్ఎం పదోన్నతులు కల్పించిన తదుపరి స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు నిర్వహించాలన్నారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు విద్యాశాఖలో పెను సంక్షోభాన్ని సృష్టించాయన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు మాట్లాడుతూ. అవసరమైతే ప్రమోషన్స్ కొరకు హైకోర్టు అనుమతి తీసుకోవాలని కోరారు.జిఓ నెం. 15, 110 ద్వారా స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్గ్రేడ్ చేసిన 10479 భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు హైకోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత షెడ్యూల్ లోనే ప్రమోషన్లు కల్పించాలన్నారు. అప్గ్రేడ్ అయిన పోస్టుల్లో పదోన్నతి రాకుండా మిగిలిపోయిన భాషాపండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు సమాన సంఖ్యలో ఎస్జీటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజస్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా అప్ గ్రేడ్ చేసి సవరించిన సర్వీసు నిబంధనల జిఓలు నెం. 2, 3ల ప్రకారం భాషాపండితులకు, జిఒ నెం 9,10ల ప్రకారం పిఈటిలకు పదోన్నతులు కల్పించాలని టిఎస్ యుటిఎఫ్‌గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు సుధీర్ రెడ్డి, వెంకటేష్, శ్రీహరి, కృష్ణ మండల బాధ్యులు నాగరాజు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, కనకయ్య ఆగయ్య ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మార్గంలో పయణిద్దాం... ప్రశాంత జీవితం సాగిద్దాం...

- కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ



మహాత్మ గాంధీజీ చూపిన మార్గంలో నడిచి అందరూ ప్రశాంతమైన జీవనం కొనసాగిద్దామని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలో సబ్ జైలులో గాంధీ జయంతి కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి సివిక్రమ్,అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జైలర్ పి కృష్ణ కాంత్‌తో కలిసి ఆయన పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షణిక ఆవేశంలో తెలియక కొంతమంది తప్పులు చేస్తారని, ఆ తప్పులను గుర్తించి సరిదిద్దుకొని సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. ఖైదీల సౌకర్యార్థం రుచికరమైన భోజనం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సబ్ జైల్లోని వసతులను పరిశీలించారు. ఖైదీలకు కావాల్సిన సౌకర్యాలు, అందుతున్న సేవల గురించి సబ్ జైలర్‌ను అడిగి తెలుసుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా సబ్ జైల్‌లో ఖైదీలకు ఆటల పోటీలు నిర్వహించారు. అందులో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శ్రీనివాస్, జైల్ డాక్టర్ కిషోర్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా...

- జూన్ కల్లా అశ్వరావు పల్లి కుడికాలువ పనులు పూర్తి
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘనపురం



నేను మంత్రిగా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లింగాలగణపురం, రఘునాథ్‌పల్లి మండలాలకు జనగామ నియోజకవర్గంలో ఉన్నందున సేవలు అందించ లేకపోయానని తొలిసారి వచ్చాను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా దేవాదుల కాల్వపనులను పూర్తి చేసి సాగునీరు అందిస్తానని ఎమ్మెల్సీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు.సోమవారం మండలంలోని రామచంద్ర గూడెం జీడికల్ గుమ్మడవెల్లి సిరిపురం కళ్లెం మాణిక్యపురం మందోని గూడెం గ్రామాలలో పర్యటించారు జీడికల్ గ్రామంలో శ్రీ జీడికంటి వీరాచల సీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన మాట్లాడుతూ జనగామ నుండి జీడికల్ వరకు డబల్ రోడ్డు నిర్మిస్తామని, అశ్వరావుపల్లి రిజర్వాయర్ కుడికాలు నుండి లింగాల గణపురం మండలంలోని తొమ్మిది గ్రామాలకు దేవాదుల వచ్చే కాలువ పనులను జూన్ మాసం కళ్ళ పూర్తి చేసి పంటలకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్‌లు వాణి, రాజు శ్రీపాల్ రెడ్డి,గణపతి,శ్రీధర్, లక్ష్మీ భాస్కర్ రెడ్డి, శ్వేత, సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి మల్లేశం, ఎంపిటిసిలు కిరణ్ కుమార్, కృష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ మధు,పిఏసిఎస్ చైర్మన్ లు ఉపేందర్, శ్రీశైలం, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, గంగధర్, విష్ణు, కుమార్ స్వామి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



సత్యం, అహింసతో స్వాతంత్రాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ వీరుడు గాంధీజీ ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హ నుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ వద్ద గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి, మాజీ ప్రధాని లాల్ బహు దూర్ శాస్త్రి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు జయంతిల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు బండిపెళ్లి మనమ్మ, లావుడియా భాస్కర్ నాయక్, మాదాసు హరీష్, గాదపాక భాస్కర్,బైరు భార్గవ్, ఐలేష్, పులి గణేష్, తొర్రూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలువేరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో...

గాంధీ జయంతిని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి, ఆర్యవైశ్య సంఘం, దయన్న దివ్యాంగుల సేవా సమితి, బిజెపి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు వీరమనేని సోమేశ్వరరావు, రాపాక విజయ్,బోనగిరి కృష్ణమూర్తి, బోనగిరి సాగర్, రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య, కమ్మగాని శ్రీకాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేటి నిరసన జయప్రదం చేయండి : సీఐటీయూ

నవతెలంగాణ-జనగామ

లక్కింపూర్ కేరిలో రైతులపై కాల్పులు జరిపి చంపిన సంఘటనకు ఘటనకు బాధ్యుడైన కేంద్ర సహాయ మంత్రి అజయ్ మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఈ ఘటనకు నిరసనగా నేడు జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్‌లు పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. లక్కింపూర్ కేరిలో రైతులపై కాలు జరిపి చంపిన కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడిపై నేటికీ చర్య తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్, సీఐటీయూ జిల్లా కోశాధికారి విజేందర్ పాల్గొన్నారు.



చలో ఢిల్లీకి తరలిన ఐద్వా నేతలు

నవతెలంగాణ-జనగామ



మహిళలు సాధించన్న హక్కుల్ని కాలరాస్తున్న బీజేపీని గద్దెదించాలని మహిళా గళాన్ని వినిపించడం కోసం ఐద్వా ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి జనగామ జిల్లా నుండి ఐద్వా నేతలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన ఢిల్లీలో పెద్ద ఎత్తున నిర్వహించు ర్యాలీని జయప్రదం చేసేందుకుగాను మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల మీద హింస, హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరిగాయన్నారు. ముఖ్యంగా బాలి కలపై హత్యలు, అత్యాచారాలు పెరిగాయని తెలిపారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అత్యాచారాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల స్వేచ్ఛ స్వాతంత్రాలపై బతుకుదెరువుపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఏమి మాట్లాడాలి, ఏ ఆహారం తినాలి, ఏ దుస్తులు కట్టుకోవాలి, ఎంతమంది పిల్లల్ని కనాలని బీజేపీ నాయకులు శాసిస్తున్నారని మండిపడ్డారు. అత్రాస్ ఘటన దేశాన్ని కుదిపేసిన సంగతి మన ముందు ఉందన్నారు. మణిపూర్ మారణ హోమం ఘటన ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్టను మంట కల్పిందన్నారు. ఈ ఘటనలపై నోరు విప్పని మోడీ బీజేపీ ప్రభుత్వానికి హఠాత్తుగా 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తుకొచ్చిందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చే ముందు మేనిఫెస్టోలో మహిళా రిజర్వేషన్ బిల్లును పెట్టిందని, కానీ తొమ్మిదిన్నర సంవత్సరాల్లో మహిళా బిల్లు గుర్తుకు రాలేదన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముగింపు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టారన్నారు. తక్షణమే అమలు చేయకుండా జనగణన, నియోజక వర్గాల పునర్విభజన తర్వాత బిల్లు అమల్లోకి వస్తుందని చెప్పటం మోసం చేయడమే అన్నారు. ఎన్నడూ లేని విధంగా బీజేపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు. 2014లో గ్యాస్ బం డ రూ. 410 ఉంటే ఈరోజు 1200 రూపాయలు పెంచిందన్నారు. రూ. 200 తగ్గించి కొండంత పెంచి గోరంత తగ్గించి గొప్పలుచెప్పుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ మరోపక్క అల్పాహారం నుండి సూది పిన్నీసు పై జిఎస్టి వేసి పేదల రక్తాన్ని పీల్చుతుందని విమర్శించారు. నాడు జనగామ తాలూకా దోపిడిని ఎదిరించిన ఐలమ్మ స్ఫూర్తితో గరిట తిప్పే చేతుల్ని తుపాకులు పట్టించిన మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మహిళలు కదలి వచ్చి బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి జనగామ జిల్లా చరిత్రను మరోసారి ప్రజలకు తెలియజేయాలని పిలుపు నిచ్చారు.ఢిల్లీకి తరలి వెళ్లిన వారిలో ఐద్వా నాయకులు చీర రజిత,మోకు భవాని, పందిళ్ళ కళ్యాణి, పొన్నాల ఉమ, బూడిద అంజమ్మ, చెప్యాల శారద తదితరులు పాల్గొన్నారు.

నల్ల నరసింహులు పోరాటం దేశానికే ఆదర్శం

- ఘనంగా నల్ల నరసింహులు జయంతి వేడుకలు
- విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు పోరాటం దేశానికి ఆదర్శమని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నరసింహులు 97వ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గల బస్టాండ్ సర్కిల్లో నల్ల నరసింహులు చిత్రపటానికి జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, నల్ల నరసింహులు కుమార్తె అరుణ, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘుతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విసునూరు దేశ్ముఖ్ రాపాంద్రా రెడ్డితో పాటు నిజాం నవాబులను గడగడలాడించిన వీరుడు నల్ల నర్సింహులు అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నెమరు వేసుకునేందుకు పాలకుర్తిలో విగ్రహ ఏర్పాటుకు మంత్రి ఎర్రబెల్లి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ పురుషోత్తం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ ఖాన్,తిగారం సర్పంచ్ పోగు రాజేశ్వరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, సోమనాధ కళాపీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ, మండల పద్మశాలి సంఘం పూర్వాధ్యక్షుడు దేవసాని కపాకర్, మండల పద్మశాలి సంఘం కోశాధికారి కూరపాటి సుదర్శన్, మార్గం లక్ష్మీనారాయణ, ఏ.సోమేశ్వరరావు, ఎడవల్లి సోమ్మల్లయ్య మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పోగు చిరంజీవి, రాపోలు తిరుపతి, సహాయ కార్యదర్శి శ్రీరాం సుధాకర్, బైరు భార్గవ్‌తో పాటు పలు గ్రామాల పద్మశాలి సంఘం అధ్యక్షులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మోడీ కోట్లు ఇస్తుంటే కేసీఆర్ కోతలు కోస్తుండు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణకు పీఎం మోడీ కోట్ల రూపాయలను ప్రకటిస్తుంటే సీఎం కేసీఆర్ అమలు కానీ హామీలతో కోతలు కోస్తున్నాడని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేకరామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో గల మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దొంగరి మహేందర్, శివరాజ్ యాదవ్, మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, భాగాల నవీన్ రెడ్డి, మారం రవికుమార్, నిరంజన్ రెడ్డి, చిదురాల హరికృష్ణ, నజీర్, దుంపల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రమేష్ రాజాపై కేసులు ఎత్తివేయాలి

- ఐప్వా రాష్ట్ర కన్వీనర్ రజిత

నవతెలంగాణ-పాలకుర్తి



సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజాపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని అఖిల భారత ప్రగతిశీల మహిళ సంఘం (ఐప్వా) రాష్ట్ర కన్వీనర్ అనంతోజు రజిత డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను ప్రశ్నించినందునే సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పై, నాయకులపై కక్ష్యసాధింపు చర్యలకు అధికార పార్టీ పాల్పడుతోందని విమర్శించారు. గత 15ఏళ్లలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజా సమస్యలను విస్మరించారని అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో కనీసం ప్ర భుత్వ జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజి ఏర్పాటు చేయకపోవడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. 30 పడకల వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా మార్చలేదని, పోస్ట్‌మార్టం సౌకర్యాన్ని కల్పించలేదని తీవ్రంగా విమర్శించారు. ఆరేండ్లుగా పాలకుర్తి ప్రాంతంలో లిబరేషన్ పార్టీ ప్రజాస్వామిక పద్దతుల్లో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతూ ప్రభుత్వాన్ని పాలకులను ప్రశ్నిస్తున్నారని తెలిపారు. నికరంగా నిలబడి ప్రజల సమస్యలను పాలకుల హామీలను ఎత్తి చూపి గట్టిగా ప్రశ్నించడాన్ని జీర్ణించుకోలేక రమేష్ రాజాపై అక్రమంగా కేసులు పెట్టారని, అక్రమ కేసులతో ఉద్యమాలను అణచి వేయలేరని తెలిపారు. పాలకుర్తి చారిత్రక ఉద్యమ నేప థ్యం కలిగిన ప్రాంతమని, విప్లవోద్యమ వారసత్వాన్ని లిబరేషన్ కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి జీడి సోమయ్య, పట్టణ కార్యదర్శి శివ ప్రసాద్, సారయ్య, సురేష్, సోమయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో ఎంపీటీసీ తిరుమల శైలజా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ముస్తఫా నగర్‌కు చెందిన ఎస్.కె రఫీ ఇంటి నుండి గుణ గంటి లక్ష్మి ఇంటి వరకు 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాతా గణేష్, సర్పంచ్ కోటమ్మ, వార్డు సభ్యులు బచ్చలి సావిత్రి, జినక రేణుకబిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని రామమూర్తి గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ చెరుకుపల్లి నాగమణి, గ్రామ శాఖ అధ్యక్షులు తునికి పాటి నాగేందర్, మండల ప్రచార కార్యదర్శి విడుదల వీరభద్రం, నాయకులు నారాయణ రెడ్డి, రాంబాబు, అమత రెడ్డి, చిన్న బుజ్జి, భాష, వెంకన్న, నరసయ్య విశ్వనాథం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జియో టవర్ నిర్లక్ష్యంతో ఎద్దు మృతి - 75 వేల నష్టం



నవతెలంగాణ-నర్సింహులపేట

జియో టవర్ నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్‌తో పాడి ఎద్దు మృతి చెందిన ఘటన మండలంలోని పెద్దనాగరం స్టేజ్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రైతు బొబ్బ పద్మకు చెందిన కాడేడ్లు మేత వేసుకుండగా, పక్కనే ఉన్న జియో టవర్‌లో ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫారంనకు ఎర్త్ ఫెయిల్ అయి ఎలక్ట్రికల్ షాక్ తగిలి అక్కడికక్కడే ఎద్దు మృతి చెందింది. 75 వేల రూపాయల విలువ గల ఎద్దు చనిపోయిందంటూ రైతు పద్మ కన్నీటి పర్యంతమైంది. సంఘటన స్థలానికి పశు వైద్యాధికారి డాక్టర్ సౌమ్య చందర్ సందర్శించి పోస్టుమార్టం నిర్వహించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సైదులు పంచనామ రిపోర్టును అందజేశారు. అనంతరం రైతు పద్మ మాట్లాడుతూ జియో టవర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

అంగన్వాడీ టీచర్లను మోసం చేయవద్దు

- అక్టోబర్ 4న చలో హైదరాబాద్
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ సారథి







నవతెలంగాణ-తొర్రూరు

అంగన్వాడీ ఉద్యోగులు 23 రోజులుగా తమ హక్కుల సాధన కోసం నిరసన, సమ్మె చేస్తుంటే కేసీఆర్ ప్రభుత్వాం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని, కెసిఆర్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి అంగన్వాడీ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి.అజయ్ సారథి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడి టీచర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన సిఐటియు, ఏఐటియుసి మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, గణపురం లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావులు మాట్లాడుతూ నియంత పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ తీరు మార్చు కోకపోతే వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పడం తథ్యమని, ఇప్పటికైనా కేసీఆర్ నియంతత్వ పోకడ మానుకొని, అంగన్వాడీలతో చర్చలు జరిపి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలు నెలవేతనం వర్తింపజేసి అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల అన్ని పార్టీలను ఏకం చేసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. అంగన్వాడీలకు సిపిఐ, సిపిఎం నాయకులు సమస్యలు పరిష్కరించే వ రకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి సుకన్య, నాయకులు లలిత, పద్మారాణి, అంగన్వాడీ టీచర్లు సిహెచ్ శైలజ, సురేఖ, సాంబలక్ష్మి, లత, ఆయాలు రామతార, సు భద్ర, స్వరూప, ప్రమీల పాల్గొన్నారు.

మరిపెడ : అంగన్వాడి టీచర్లను ప్రభుత్వం గుర్తించి వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) యూనియన్ జిల్లా నాయకురాలు రమాదేవి అన్నారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గాంధీ జయంతి సందర్భంగా గాంధీకి ఘన నివాళులర్పించారు. పాలకుల కండ్లు తెరిపించేలా చూడాలని గాంధీని అంగన్వాడీలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్బాయి పాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ ,స్వరూప, మంగమ్మ, ధర్మారం సెక్టార్ లీడర్లు నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలుజ్యోతి, కవిత, నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు కనకమ్మ, తాళ్ల ఉకల్ సెక్టార్ లీడర్ రమా, స్వర్ణ, మరిపెడ సెక్టార్ నాయకురాలు కళమ్మ, పుష్ప పాల్గొన్నారు.

నరసింహులపేట : మండల కేంద్రంలోని అంగన్వాడీల నిరవధిక సమ్మెకు ఏఐటియుసీ జిల్లా అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి అజయ్ సారధి రెడ్డి సంఘీభావం తెలిపి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో, శ్రావణి, సరోజన, సుహాసిని, విజయ, కవిత, సరిత, చంద్రకళ, ఆయాలు కమల, లీల, బుజ్జి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారిపై నిర్లక్ష్య వైఖరిని విడనాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు, సిఐటియు మండల కార్యదర్శి మీసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె సోమవారం నాటికి 22 రోజులు చేరిన సందర్భంగా సమ్మెకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణ మరింత ఆందోళన కార్యక్రమాలు చేయవలసి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషన్ పల్లి నవీన్, సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బోల్లం ఎల్లయ్య, అంగన్వాడీలు లక్ష్మీనరసమ్మ, వీరలక్ష్మి, వెంకటలక్ష్మి, పద్మ, రాజ్యలక్ష్మి, వెంకటమ్మ, జమాల్బి, జ్యోతి, కవిత, ఎల్లమ్మ, సక్కుబాయి, అనిత, పద్మ పాల్గొన్నారు.

మహబూబాబాద్ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మహబూబాబాద్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి వేడుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నర్ర శ్రావణ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు బిందు, ఎల్ఆర్ ఈశ్వరి మంగ, ఆండాలు, వీరలక్ష్మి, శివకుమారి, పద్మ అనురాధ, సౌమ్య, మరియా, గీత పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

- డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

మనం చేసే రక్తదానం ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం అవుతుందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెం ట్ కమిటీ సభ్యులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక అతిథి గృహంలో సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, స్థానిక లైన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానమే మహాత్మా గాంధీకి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ పూర్వపు గవర్నరు తమ్మెర లక్ష్మీనరసింహారావు, మైబాద్ బ్లడ్ బ్యాంక్ డాక్టరు తేజస్వి, రీజియన్ చైర్మన్ శారద, రెడ్ క్రాస్ సొసైటీ డిసి మెంబరు తమ్మెర విశ్వేశ్వరరావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు గంజి విజయపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తమర వీరభద్ర రావు, పెరమళ్ళ రమేష్, జోన్ చైర్మన్ సారథి వెంకన్న, నాగవాణి, తాటికొండ శ్రీనివాస్, రేగోరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కమిటీలు ఏకగ్రీవం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని ధన్నసరి, వెంకటగిరి, కాట్రపల్లి, భవానిగడ్డ తండాల్లో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తోనుపునూరి సాయికృష్ణ ఆధ్వర్యంలో యూత్, సోషల్ మీడియా కమిటీలు ఆయా గ్రామాల సర్పంచ్లు, పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, మాజీ మండల యూత్ అధ్యక్షుడు శతకోటి నరేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి పాయిరాల శరత్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము రాహుల్, మండల యూత్ ఉపాధ్యక్షుడు ఎదునూరి నరేష్, కోశాధికారి కాసు సాయి యాదవ్, పాల్గొని సమన్వయ పరుస్తూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీలకు మూడవసారి తెలంగాణకి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని, మానుకోట అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ని ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం సలహాలు, సూచనలు చేశారు.

బీఎస్పీ డోర్నకల్ కన్వీనర్‌గా సువార్త కృష్ణమూర్తి

నవతెలంగాణ-మరిపెడ

బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్‌గా అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన జినక సువార్త కృష్ణమూర్తిని నియమించినట్లు బహుజన్ సమాజ్ పార్టీ మహబూబాబాద్ మహిళా జిల్లా కన్వీనర్ పార్వతి రమేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీ రమేష్ నాయక్ మాట్లాడుతూ సువార్త ప్రస్తుతం మరిపెడ మండల కన్వీనర్‌గా పనిచేస్తున్నారు. పార్టీ నిర్మాణంలో భాగంగా నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతన అసెంబ్లీ మహిళ కన్వీనర్ జినక సువార్త మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను డోర్నకల్ నియోజకవర్గ మహిళా కన్వీనర్‌గా నియమించినందుకు నా నియమానికి సహాయ, సహకారాలు అందించిన పార్టీ జిల్లా నియోజకవర్గ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ మహిళల సమస్యలపై, పార్టీ నిర్మాణంపై నా వంతు కృషి చేస్తానని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష్యాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

అభివృద్ధి కావాలంటే.. మండలం రావాలి..

- పెద్దముప్పారం సాధన కమిటీ డిమాండ్



నవతెలంగాణ-దంతాలపల్లి

గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం పెద్ద ముప్పారం గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్దముప్పారం సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా సాధన కమిటీ సభ్యులు మిడతపల్లి వెంకన్న, ఉడుగుల ఐలేష్ యాదవ్, కొండ సాయిలు మాట్లాడుతూ ఇటీవలే మహబూబాబాద్ జిల్లాలో నూతన మండలాలను ఏర్పాటు చేశారని, అదే తరహాలో అత్యధిక జనాభా ప్రాతిపదిక గల పెద్దముప్పారం గ్రామం ఏలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఆమడ దూరంలో ఉందని, గ్రామం అభివృద్ధి చెందాలంటే నూతన మండలం కావాలని పెద్ద ముప్పారం గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మిడతపల్లి వెంకన్న, ఐలమల్లు, సాయిలు, ఉడుగుల ఐలయ్య, శ్రీనివాస చారి, నరేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి : బీఎస్పీ

నవతెలంగాణ-నరసింహులపేట

మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ మహిళ జిల్లా కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆమె విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ఐదు నెలల నుండి కార్మికులకు బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ సంఘాల సభ్యులు విద్యార్థులకు భోజనం పెట్టుటకు అప్పులు తెచ్చి ఇంకా పెట్టుబడికి సరిపోక వారిపై ఉన్న కొద్దో, గొప్పో సొమ్మును కుదువ బెట్టి ఎన్నో సమస్యలకోర్చి భోజనం పెట్టిన కూడ దీర్ఘకాలికంగా బిల్లులు ఇవ్వక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ప్రభుత్వ రంగాల్లో పనిచేసే అన్ని రంగాల కార్మికులు నెలలకొద్ది సమ్మె చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి దున్నపోతు పై వానకురిసిన చందగా ఉన్నదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మికుల పక్షాన దశలవారిగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆమె వెంట, బిఎస్పీ జిల్లా ఇంచార్జ్‌లు ఎల్ విజయ్ కాంత్, తేజావత్ అభినాయక్, ధార ప్రసాదరావు, జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐతం ఉపేందర్, జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు ఉన్నారు.

గాంధీ విగ్రహం వద్ద అంగన్వాడీల నిరసన



నవతెలంగాణ-గార్ల

అంగన్‌వాడీ లకు నెలకు 26 వేల రూపాయలు వేతనాలు చెల్లించి, వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గాంధీ పార్క్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి సోమవారం వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ హక్కుల పరిరక్షణకు గత మూడు వారాల పాటు రోడ్లపైకి వచ్చి అందోళన చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయవంతంలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా మండల నాయకులు నీలాదేవి, టి.పద్మ, వి.సుజాత, బి.కృష్ణకుమారి, కె.వసంత, శ్రీలక్ష్మి, విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పని చేయాలి

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లక్ష్యంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల పని చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. సోమవారం మండలంలోని కాన్వాయిగూడెం గ్రామ నూతన కమిటీ ఎన్నికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆటలు సాగవని, ప్రజలే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అనంతరం నూతన కమిటీ వివరాలను వెల్లడించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా కొండ మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తండాల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఈడబోయిన రాము, కోశాధికారిగా ఈడబోయిన రామ్మూర్తితో పాటుగా, పలు అనుబంధ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎండీ ముక్తార్ పాషా, తోటకూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీష్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదురు సైదులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షులు తాటిపాముల సంపత్ పాల్గొన్నారు.

మత్యువుతో పోరాటం

- 8 ఏళ్లుగా తల సేమియా వ్యాధితో నరకం
- ఆపరేషన్‌కు రూ.20 లక్షలు అవసరం
- మనసున్న మారాజులు ఆదుకోవాలని విన్నపం



నవతెలంగాణ-నర్సింహులపేట

తోటి పిల్లలతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడపాల్సిన ఓ బాలుడు రక్తదాహానికి మారుపేరైన తలసేమియా వ్యాధి పట్టి పీడిస్తోంది. పుట్టిన 3నెలల నుండి ఇప్పటి ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకుంటు కొడుకును కాపాడుకునేందుకు తల్లడిల్లుతున్నారు. మారాజులు మంచి మనస్సు చేసుకొని ఆపన్నహస్తం అందించి తమ కుమారుడు వైద్యానికి ఆర్థిక సహాయం అందజేయాలని తల్లితండ్రులు కోరుతున్నారు. వివరాలు.. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం, వస్రాం తండ గ్రామ పంచాయితి శివారు గాంగ్య తండాకు చెందిన గుగులోతు రమేష్, లక్ష్మి దంపతులకు వీక్షిత్ అనే ఎనిమిది సంవత్సరాల వయసున్న కొడుకు ఉన్నాడు. పుట్టిన మూడు నెలల తర్వాత బాలుడు అనారోగ్యానికి గురవ్వడంతో వైద్యులకు చూపించారు. తరచూ రక్తం అవసరమయ్యే తలసీమియా అనే వ్యాధికి గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. ఆపరేషన్‌కు రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని, మనసున్న మారాజులు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసి తమ కొడుకుకు ప్రాణభిక్ష పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖాతా నంబర్ 32261317809 ఐఎఫ్ఎస్‌సీ కోడ్ ఎస్‌బీఐఎన్ 0005652 ఫోన్ పే/గూగుల్ పే9441003114కు దాతలుపంపాలని కోరారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నిక

నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు ఆధ్వర్యంలో దంతాలపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా రొయ్యల సురేష్‌ను సోమవారం నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. గ్రామ పార్టీ ఎన్నికలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్మీనారాయణకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం

ఆదివాసి ముద్దుబిడ్డ టేకులగూడెం మాజీ సర్పంచ్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంద సీనియర్ నాయకులు పాయం నారాయణ మృతి పట్ల సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తున్నట్లు కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు తెలిపారు. లక్ష్మీ నారాయణకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. చిన్నతనం నుండే విప్లవ ఉద్యమాలకు ఆకర్షితుడై నాటి నుండి నేటి వరకు అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొని క్రియా శీలక పాత్రను పోషించాడని అన్నారు. తన మతి వారి కుటుంబానికి కాకుండా ఇల్లందు నియోజకవర్గ విప్లవ ఉద్యమాలకు తీరని లోటుగా పేర్కొన్నారు.

గేదెల అపహరణపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

నవతెలంగాణ-కురవి

సీరోలు మండలంలోని కొత్తూరు (సీ) గ్రామానికి చెందిన వీరిశెట్టి వెంకటయ్యకు సంబంధించిన ఆరు శాళ్లిల గౌడి గేదలను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి అపహరించుకపోయినట్లు సీరోలు పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. గత 20 రోజుల క్రితం కురవి మండలంలోని మొగిలిచర్ల గ్రామానికి చెందిన రైతు వద్ద రూ. మూడు లక్షల రూపాయల వ్యయంతో ఆరు శాల్తీల గౌడు గేదెలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రోజు మాదిరిగానే ఉదయం నుండి సాయంత్రం వరకు పంట క్షేత్రంలో గేదలను మేపుకొని సాయంత్రం తన షెడ్డులో గేదెలను కట్టేయగా గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి టాటా ఏసీ వాహనం ద్వారా గేదెలను అపహరించకపోయినట్లు ఆయన ఫిర్యాదులు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిరోల్ ఎస్సై రమాదేవి తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన బద్దుల వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆజ్మీర శంకర్ నాయక్ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రచార కార్యదర్శి, ఎంపీటీసీ మోహన్ జీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అన్ని వేళల పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మధుకర్ రాజు, విశ్వనాథం, వెంకన్న ప్రవీణు, వనజ, కుమారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటలు చేస్తాం

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సాధుల శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో ఉన్న దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అని ఆ సంఘం రాష్ట్ర నాయకులు సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం కెవిపిఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత జాతి సంక్షేమం కోసం పాలకులు కృషి చేయాలన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో దళితులకు అనేక వాగ్దానాలు చేసి విస్మరించారని దళితుల కోసం ఇచ్చిన ప్రతి హామీ పేపర్ ప్రకటనకే పరిమితమైందని విమర్శించారు. దళితుల ఓట్లను తన రాజకీయ ఎదుగుదలకు వాడుకొని దళితులను వంచించడం సిగ్గుచేటు అన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో గాంధీపార్క్‌లో ఉన్న ఉన్నటువంటి అంబేద్కర్ భవన్‌ని కూల్చివేసి ఇప్పటి వరకు స్థిరమైన భవనాన్ని ఏర్పాటు చేయలేదని అన్నారు. తక్షణమే ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి కోర్టు ఎదురుగా ఉన్నటువంటి ఓసి క్లబ్‌ను అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మార్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు. జిల్లాలో పేద ప్రజల సమస్యలు పట్టని ప్రభుత్వం పాలకులకు స్పష్టమైన అభివృద్ధి హామీ ఇచ్చేవరకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. పేద ప్రజలు ఎక్కడ గుడిసెలు వేసుకుంటే అక్కడ దౌర్జన్యం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసి అనేక చట్టాలు సాధించిన ఘనత కెవిపిఎస్‌కు ఉందని ఈ క్రమంలో భవిష్యత్తులో కెవిపిఎస్ తీసుకునే ప్రతి నిర్ణయం దళిత జాతి సంక్షేమం కోసమే కాబట్టి కెవిపిఎస్ ఇచ్చే ప్రతి పిలుపును అందుకొని దళిత జాతి మొత్తం కదలి రావాలని పిలుపు నిచ్చారు.

జిల్లాలో ఉన్న దళితులందరికీ దళిత బంధించి దళితుల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కేవీపీఎస్ నిర్వహించే ప్రతి పోరాటానికి దళిత సమాజం పెద్ద ఎత్తున కదిలి రావాలని కోరారు. అదే విధంగా ఈ రోజు నుండి 8రోజుల పాటు జరిగే ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలనీ కోరారు. కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోదర సంఘాలైన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిల పీరయ్య, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు గుగులోతు కిషన్ నాయక్ అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి నీరుడు సామేల్ కెవిపిఎస్‌కు శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు యనమాల కిరణ్, సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్, కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి మందుల మహేందర్, పట్టన నాయకులు, చీపిరి యాకయ్య, నూనె శ్రీనివాస్, అలవాల ఆనంద్, సోమారపు ఎల్లయ్య చేపూరి గణేష్ నరసింహారావు, నాగేలి సురేష్, శేషం ప్రశాంత్, మచ్చ వెంకన్న, సూర్య ప్రకాష్, శేషం కిరణ్, నరసింహారావు, కొమ్ము శ్రీను పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి



నవతెలంగాణ-మహబూబాబాద్

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురష్కరించుకుని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ గాంధీ ప్రపంచానికి సత్యం, అహింసా మార్గాలను చూపినారన్నారు. దేశంలో స్వతంత్ర ఉద్యమ కారులను ఏకతాటిపైకి తెచ్చి అహింసతో దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టి, అహింసా వాదంతో ఏదైనా సాధించవచ్చని నిరూపించారని గుర్తు చేశారు. దేశ పౌరులు గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో పోలీసు విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

- సంక్షేమ హాస్టల్ తనిఖీ చేసిన జిల్లా అధికారి నరసింహస్వామి



నవతెలంగాణ-మరిపెడ

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం వారి మెరుగైన సౌకర్యాలు అందిస్తుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఎస్సీ బాలుర హాస్టల్లో ఆయన ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్లో ఉన్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకుడు వీరబాబు మాట్లాడుతూ పాదయాత్రలో జీపుయాత్రలు పోరాటాలు చేయడం వలన ప్రభుత్వం స్పందించి మరిపెడ బీసీ బాయ్స్, బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు బెడ్ షీట్స్, నోట్ బుక్స్, ప్లేట్స్ జిల్లా అధికారి నరసింహస్వామి, ఎస్ఎఫ్ఐ నేత వీరబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. జిల్లా డిబిసిడిఓ నరసింహస్వామి మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండాలని, విద్యార్థులకు మినరల్ వాటర్ పంపిణీ చేయాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లాలని హాస్టల్ పర్యావరణంలో విష జ్వరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఉమామహేశ్వర్, విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ గృహలక్ష్మి వర్తింపజేయాలని వినతి



నవతెలంగాణ-గార్ల

అర్హులైన వారందరికీ గృహ లక్ష్మీ పథకం కింద ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం మండల నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పినిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ నునావత్ జ్యోతి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో సీపీఎం శాఖ కమిటీ అధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి అధికారులకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన దళితులందరికీ గ్రామ సభ ఏర్పాటు చేసి దళిత బంధు అందించాలని, గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కులాలకు అతీతంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులైన పేద వృద్ధులకు, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత పాటించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తించేలా కృషి చేయాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని సర్పంచ్ ఎన్.జ్యోతి, కార్యదర్శి జి.లలితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.అలి వేలు, వి.సాయి.గ్రామస్థులు పి.వెంకన్న, పి.శ్రీనివాస్, ఎన్.రావూజీ, యశోద, వెంకటమ్మ, మంగమ్మ, పుట్నా తారాసింగ్, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

నవతెలంగాణ-దంతాలపల్లి

నెల్లికుదురు మండల కేంద్రంలో ఈ నెల 4న విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ తొర్రూర్ డిఈ మధుసూదన్, ఏఈ జోహార్ పాషా తెలిపారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈ సదస్సును డివిజన్లోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా ఏఎమ్మార్ 31వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలోని కాపురం బ్లాక్-1 ఓసీపీలో బొగ్గునిక్షేపాలు వెలికితీస్తున్న ఏఏ మ్మార్ కంపెనీ 31వ వార్షికోత్సవ వేడుకలను ఓసీపీ క్యాంపులో సోమవారం ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలోని సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్మికుల రక్షణ తమ ధ్యేయమని, ఓసీపీలో పని చేసే కార్మికులు, ఉద్యోగులు, అధికారులు అందరూ సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, హెచ్ఆర్ డీజీఎం రవికుమార్, అధిక సంఖ్యలో అధికారులు, కార్మికులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు

ఫొటో ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో జిల్లా అధ్యక్షులు రఫీ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో 6,7,8 తేదీలలో జరగబోయే ఫొటో ఎక్స్‌పో సంబంధిత పోస్టర్‌ను సోమ వారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మేకల రాజేష్, ఉపాధ్యక్షులు కావేరి సంతోష్, కోశాధికారి పెండ్యాల నరసింహస్వామి, గౌరవ అధ్యక్షులు బుర్ర లింగయ్య గౌడ్, సభ్యులు సమ్మయ్య, సుధాకర్, రాజు, జయంత్, సాగర్, నగేష్, ప్రవీణ్, రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు సోమవారం రూ.9కోట్ల55లక్షలతో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 9వ,10వ వార్డులు పుల్లూరి రామయ్య పల్లిలో సీసీ రోడ్డు నిర్మాణాలు, ప్రధాన రహదారి నుంచి పిల్లోనిపల్లి వరకు సైడ్ డ్రైన్‌లు, బీటీ రోడ్డు, స్మశానవాటికలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. గతంలోనే రూ.20 కోట్లతో పలు వార్డులను అభివృద్ధి చేసినట్టు చెప్పారు. 9,10వార్డుల్లో అభివృద్ధి చూస్తే భూపాలపల్లిలో జరిగిన అభివద్ధి స్పష్టంగా కనబడుతుందన్నారు. పల్లెల్లో



జరుగుతున్న అభివృద్ధి పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి పనులు చేసుకోవచ్చని సూచించారు. దొంగమాటలు చెప్పే ప్రతిపక్ష నాయకులు ఏమిచేస్తారని ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను, ప్రాంతాలను సమదృష్టితో చూస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో 90శాతం అభివృద్ధి జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు సమ్మయ్య, సంపత్, రజిత, అనిల్ లతోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడవాలి

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-గణపురం

మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుచుకోవాలని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో అక్టోబర్ 2 మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరా టాలు చేసి స్వతంత్రాన్ని అందించిన ఘనత మహాత్మా గాంధీదేనని కొనియా డారు. భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు. తాసిల్దార్ సతీష్ కుమార్. ఎంపీడీవో అరుంధతి, సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, పోలిస్‌స్టేషన్‌లో ఎస్సై మచ్చ సాంబమూర్తి, గ్రంథాలయంలో ఆదిముల్లా మురళి, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రరెడ్డి, వ్యవసాయశాఖ మార్కెట్ కమిటీ చైర్మెన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పంచాయతీ కార్యదర్శి హేమంత్, తదితరులు పాల్గొని గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

నవతెలంగాణ-ములుగు

మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకో వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో ప్రసాద్ అన్నారు. సోమవారం మాహత్మా గాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సత్యాగ్రహమే అయుధంగా అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతం త్ర్య సముపార్జ చేసిన మహనీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గంలో పయణించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌లో మహాత్మా గాంధీ జయంతి

మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను స్థానిక జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదట గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచం శాంతి కి గాంధీజీ మార్గదర్శి అన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియా డారు. దేశం అంతటిని ఒకే తాటిపైకి తెచ్చి స్వాతంత్రాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర వహించి చివరి శ్వాస వరకు శాంతి అహింసా మార్గాలను ప్రచారం చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. రెడ్కో చైర్మెన్ సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పోరిక గోవింద్‌నాయక్, సుధీర్‌యాదవ్, శశికంత్, బీఆర్ఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షుడు సాయికుమార్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో ఎల్ఐసీ పాత్ర అమోఘం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య

నవతెలంగాణ - ములుగు



దేశ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధిలో ఎల్ఐసీ సేవలు అమోఘమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య అన్నారు. లియాఫీ 1964 ఫార్మేషన్ డే సందర్భంగా ములుగు ఎల్ఐసి శాటిలైట్ లియాఫీ నాయ కులు ముదురుకోళ్ల సదానందం, అంకం వినయ్ కుమార్, ఎల్ల మధుసూదన్, కొండి సాంబశివరావుల ఆధ్వర్యంలో సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో గల రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. అప్పయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక అవసరాలను తీర్చడంలో భారతీయ జీవిత బీమా సంస్థ ముందు వరుసలో ఉంటుందని ఆయన అన్నారు. అంతకు ముందు ములుగు ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో లియాఫీ 1964 ఫార్మేషన్ డే సందర్భంగా ఏజెంట్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ కోడూరు రవి, ఎల్ఐసి సిబ్బంది శ్యామ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రంగాపూర్ లో వరుస చోరీలు....

- బెంబేలెత్తుతున్న ప్రజలు

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని రంగాపూర్ గ్రామపంచాయతీలో వరుస దొంగత నాలతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. ఈ రెండు, మూడు రోజుల వ్యవధిలో రెండు చోట్ల చోరీలు జరిగాయి. గత నాలుగు నెలల క్రితం మానేపల్లి అయ్యప్ప ఇంట్లో చోరీ జరిగి 25 వేల స్మార్ట్ ఫోన్ లక్ష 25 వేల రూపా యలు దొంగలించారు. ఆదివారం అర్ధరాత్రి పొదిళ్ల శ్రీకాంత్ షాప్‌లో 15 వేల రూపాయల విలువచేసే రెండు డీజిల్ డ్రమ్ములను దొంగలిం చారు. గత రెండు రోజుల క్రితం ఇదే రంగాపూర్ లో దళిత బంధు ట్రాక్టర్ లాక్ పగలగొట్టి బ్యాటరీని దొంగిలించారు. గత నాలుగు నెలల క్రితం మానేపల్లి అయ్యప్ప ఇంట్లో రూ.25 వేల స్మార్ట్ ఫోన్, రూ.1లక్ష,25వేల నగదు చోరీ చేశారు. నాలుగు నెలలు అయినప్పటికీ ఇప్పటికీ ఆచూకీ తెలవలేదు. రంగాపూర్ గ్రామంలో దొంగలు హల్‌చల్ చేస్తుండడంతో స్థానిక ప్రజలు హడలెత్తి పోతున్నారు. పోలీసులు తగిన చర్యలు తీసుకొని దొంగలను పట్టుకోవాలని కోరుతున్నారు.



కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వండి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే సీతక్క పిలుపుని చ్చారు. మండల కేంద్రంలో సోమవారం ఐటీడీఏ నుండి ఓడవాడ వరకు సుమారు ఆరు కిలోమీటర్ల మేర 5000మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వ హించారు. ముందుగా సీతక్క గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో సీతక్క ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం ప్రజలంతా కలిసి ఉద్యమిస్తే సోనియాగాంధీ రాష్ట్ర ప్రజలపై ఉన్న అభిమానంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ దోపిడీదారుల చేతుల్లో తెలంగాణ మోసపోతోం దని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీకి ప్రజలు ఓట్లు వేసి ఒకసారి అవకాశం ఇస్తే మళ్లీ ప్రజల బతుకులు మారుతాయని అన్నారు. రెండు లక్షలమందికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగ భృతి ఇప్పిస్తామన్నారు. నిత్యవసర ధరలు రోజు



రోజుకు ప్రభుత్వాలు పెంచి ప్రజలను నడ్డి విరుస్తు న్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరలు తగ్గించడమే కాకుండా ప్రతి గృహిణి ఖాతాలో రూ.2500, భూములున్న రైతులకు ఎక రాకు రూ.15000, భూములు లేని నిరుపేదలకు రూ.19000 ఇస్తామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఇల్లు ఉన్న వాళ్లకి ఇల్లు ధనవంతులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అర్హులందరికీ న్యాయం చేసి పథకాలు వర్తింపజేస్తామని అన్నారు. ఎన్నికల వేళ వచ్చిన వారి మొఖాలు వరదల సమయంలో కనిపించా యా అని ప్రశ్నించారు. ములుగు నియోజకవర్గం లో వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి అందరినీ ఆదుకున్నామన్నారు. ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని గత తొమ్మిది సంవత్సరాల క్రితమే అసెంబ్లీలో ప్రశ్నించానని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు 9 కోట్లు మంజూరు చేసి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంను గెలిపించాలని కోరారు.

అనంతరం మండల కేంద్రంలో కార్యకర్తలు నాయకులతో సీతక్క సమావేశం నిర్వహించారు . రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని గెలుపే లక్ష్యంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, యూత్ అధ్యక్షుడు బానోతు రవీందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఇరుసవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు మండల యూత్ అధ్యక్షులు వసంత శ్రీను చల్వాక సర్పంచ్ సుమతి, తదితరులు పాల్గొన్నారు.

సకల వర్గాల అభివృద్ధి దిశగా ప్రభుత్వ చర్యలు

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

సకల వర్గాల అభివృద్ధి దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవార భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన బీసీ, ఎస్టీ, ఎస్సీ కుల సంఘాల భవన నిర్మాణాల కోసం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి భూ పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మహాత్మా గాంధీ జయంతి నాడు 13 కుల సంఘాల భవన నిర్మాణాలకు భూ కేటాయింపు చేయడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఏషియా కప్ లో మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారిణీ నందిని కాంస్య పథకాన్ని సాధించిందని, సదరు క్రీడాకారిణీ తండ్రి చాయ్ అమ్ముతారని, ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం మనకు గర్వకారణం అన్నారు. ఒక తోటలో వివిధ రకాల పూలు ఉన్న విధంగా ఒకే చోట 13 కుల సంఘాల భవన నిర్మాణానికి భూ కేటాయింపులు చేశామని, భూపాలపల్లి పట్టణంలో 15 ఎకరాలు గుర్తించి అందులో 10 ఎకరాలు కుల సంఘాలకు మరో ఐదు ఎకరాలు దేవాలయ నిర్మాణానికి కేటాయించినట్టు తెలిపారు. కుల సంఘ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం కూడా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఉన్న గిరిజనులకు 8000 పోడు పట్టాలను ప్రభుత్వం పంపిణీ చేసిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ జయంతిని మనమంతా పండుగలు జరుపుకుంటున్నా మని అన్నారు. హైదరాబాదులో కీలకమైన ప్రాంతం లో బంజారా భవన్, ఆదివాసి భవన్ లను ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. కుల సంఘాలకు భూ కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. తాత్కాలి కంగా ఆయా కుల సంఘాల



నిర్మాణాలకు రూ. 10లక్షల చొప్పున నిదులు కేటాయిస్తామని అన్నారు. ఎన్నికల తర్వాత పెద్ద కులాలకు రూ. కోటి, చిన్న మధ్య తరహా కులాలకు రూ.50లక్షల చొప్పున నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. భూపాల పల్లిలో రెండు ఎకరాలలో అంబేద్కర్ భవనం నిర్మిస్తు న్నామని, రెండు కోట్ల నిధులతో గిరిజన భవన నిర్మాణ పనులకు మంజూరు చేసుకు న్నామని పేర్కొ న్నారు. తెలంగాణ ప్రభుత్వం కుల వత్తులను ప్రోత్స హి స్తుం దని అన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ వినియోగించుకోవాలి

మహిళలకు కుట్టు మిషన్ శిక్షణను సద్వినియో గం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్‌తో స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎద గాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారంభూపాలపల్లి మిలీనియం క్వార్టర్స్ లోని మెగా హాల్ ఆవరణలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమ ణారెడ్డితో కలిసి శిక్షణ పొందిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట రాణి సిద్దు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేష్ గౌడ్, రైతుబంధు సంస్థ అధ్యక్షులు, గౌడ సంఘం అధ్యక్షులు యాదగిరి, జడ్పీటిసిలు సాగర్, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



నీరా కేఫ్‌లను ప్రభుత్వమే నడిపించాలి : కేజీకేఎస్



నవతెలంగాణ-ములుగు

కల్లు గీత కార్మిక సంఘం, ఇతర సంఘాల పోరాటాల ఫలితంగానే 2019 న తెలంగాణ ప్రభుత్వం నిరా పాలసీ తీసుకొచ్చిందని, దానిని ప్రభుత్వం తాడి కార్పొరేషన్ ద్వారా నడిపించకుండా ప్రయివేట్ టెండర్స్ వేయడం సరికాదని, తక్షణమే టెండర్స్ రద్దు చేసి టాడి కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించి నీరా కేఫ్‌లను ప్రభుత్వమే నడిపించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి రవిగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రం లోని బొడ్రాయి ఆవరణలో జక్కు రాజుగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రవిగౌడ్ మాట్లాడారు. కల్లు గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు, సేఫ్టీ మోకులు ఇస్తామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామన్న మంత్రి కేటీఆర్ నేటికీ పరిష్కరించలేదని అన్నారు. ఏజెన్సీ లో రద్దు చేసిన గీత సొసైటీ లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మి కుడికి ఎలాంటి షరతుల్లేకుండా పింఛను ఇవ్వాలని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని అన్నారు. లేదంటే సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, జక్కు రాజు గౌడ్, బొమ్మగాని రమేష్ గౌడ్, కునూరు సాగర్ గౌడ్, పైడిమల్ల సాంబశివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలతో తక్షణమే సీఎం చర్చలు జరపాలి

- సమస్యలు పరిష్కారించాలి : ఆశా యూనియన్

నవతెలంగాణ- ములుగు



ఆశావర్కర్లతో సీఎం కేసీఆర్ తక్షణమే చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్క రించాలని ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 8 వ రోజు కొనసాగింది. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహాలకు వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలో రమాదేవి అధ్యక్ష తన జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆశాలకు రూ.18 వేలు ఫిక్స్ వేతనం నిర్ణయం చేసి ఆపై పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2017 లో ముఖ్యమంత్రి స్వయంగా ఆశాలకు ఏఎన్ఎం పోస్టుల్లో మొదటి ప్రియారిటి ఇస్తానని 6 సంవత్సరాలు దాటినా అమలు కాకపోతే ఎలా అని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలను కాపాడారని అన్నారు. ప్రజా ప్రతినిధులకు లేని.. పనిని బట్టి పారితోషికాల పద్ధతి ఆశాలకు ఎందుకు అని అన్నారు. ఆశాలకు హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, మట్టి ఖర్చులు, రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇతర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సమస్య లు పరిష్కారం అయ్యో దాక సమ్మె విరమించేది లేదని అన్నారు. సమ్మక్క సారక్క, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఆశాలకు పిలుపు నిచ్చారు. జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, చుంచు మంజుల, కవిత, సరిత, మమత, సారలక్ష్మి, రజిత, స్వప్న, జ్యోష్న, యశోద, సుజాత, అరుణ,పులక్క,శిరీష, సమ్మక్క, తదితరులు 60 మంది ఆశాలు పాల్గొన్నారు.

తాడ్వాయి : ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె సోమవారం 8వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మాత్మగాంధీ విగ్రహానికి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజే శారు. ప్రభుత్వం తమతో సర్వేలు చేయించుకొని సమస్యలు పరిష్కరించకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తుందని ఆరోపించారు. కనీస వేతనం రూ.18,000, 25 లక్షల ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు జయసుధ, కవిత, రమాదేవి, రజిని, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంచాల రాధిక, తాటిపెళ్లి సాయి వేద పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగునంగా ఆశా వర్కర్ల జీతాన్ని రూ.18000 నిర్ణ యించి ఇవ్వాలని, వారి డిమాండ్లను పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదని అన్నారు. ఆశ వర్కర్లు సుమలత, మానస, లక్ష్మి, కళ్యాణి భాగ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె సోమవారం 8వ రోజు కొనసాగింది. ఎంపీపీ రానిబాయ్ పాల్గొని వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో ఆశ వర్కర్ల శ్రమ వెళ్లకట్టలేనిదని కొనియాడారు. కరోనా సమయంలో ఆశవర్కర్లు ప్రజల ప్రాణాలను కాపాడూందుకు ఎంతో సేవ చేసారన్నారు. అయినా ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని, వారి డిమాండ్స్ పరిష్కరించడంలో విఫలం అయిందన్నారు. ఈ విషాయాన్ని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్తామని, త్వరలో శ్రీధర్ బాబు కూడా మద్దతు తెలుపుతారని చెప్పారు. రామారావు, కోట రాజబాపు, వరప్రసాద్, కాళేశ్వరం,అంబటిపల్లి పీహెచ్‌సీ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని ఆశాల నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఆశల సమస్యలు పరిష్కరించా లని తెలంగాణ ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు కొండ లక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 8వ రోజుకు చేరింది. కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యవసర సరుకుల ధరలు పెరగడం వల్ల ఆశ వర్కర్ల జీతాలు రూ.18 వేలు పెంచి ఫిక్స్ వేతనం చేయాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని కోరారు. 6నెలల పీఆర్సీ బకాయిలు ఇవ్వాలని, కరోనా రిస్క్ అలవెన్స్ 16 నెలలవి ఇవ్వాలని అన్నారు. నాణ్యమైన డ్రెస్సులు ఇవ్వాలని, ఏఎన్ఎం జీఎన్ఎమ్ ట్రైనింగ్ చేసిన ఆశ వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు సునిత, జ్యోతి, దేవేంద్ర, భాగ్య, సరిత, భాగ్యలక్ష్మి, సుమలత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మా డిమాండ్లు నెరవేర్చాలి : అంగన్‌వాడీలు

నవతెలంగాణ-తాడ్వాయి



ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చే విధంగా చూడాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కోరారు. సోమవారం తాడ్వాయి మండల కేంద్రంలో అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కురేందుల సమ్మక్క ఆధ్వర్యంలో కాటాపూర్‌లోని మహాత్మా గాంధీ చిత్రపటానికి మాలలు వేసి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు గ్రామాలలో, మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలను అందజేయాలని పేర్కొన్నారు. 22 రోజులుగా అన్ని వదులుకొని సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి కనబడడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. అంగన్‌వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు జమున, సరిత, నిర్మల, రమాదేవి, వెంకటలక్ష్మి, సుమలత, మంజుల, రుక్మిణి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-మహదేవపూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మహాదేవపూర్ ఎంపీపీ రాణిబాయ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీపీ మద్దతు ప్రకటించి మాట్లాడారు. జీవో-8 ప్రకారం కనీస వేతనం రూ.25000, కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు. వారికి వంట సరుకులు సరఫరా చేయాలన, వంట చేసే గదులను నిర్మించాలని అన్నా రు. వంట పాత్రలు ప్రభుత్వమే కొనివ్వాలని డిమాండ్ చేశారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజాబాబు, నాయకులు వరప్రసాద్, రామారావు పాల్గొన్నారు.



సింగరేణి కార్మికులకు కొత్త జీతాలు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణి కార్మికులకు పెరిగిన కొత్త జీతాలను సెప్టెంబర్ నెల నుండి ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యాన్ని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒప్పించిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, అధ్యక్షులు ఎల్ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య లకు పత్రికాముఖంగా ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రకటించినట్లు కోల్ ఇండియా యాజమాన్యం సెప్టెంబర్ నెల జీతాలను కోలిండియా కార్మికులకు చెల్లించడం లేదు, కానీ సెప్టెంబర్ నెలలో పెరిగిన కొత్త జీతాలను సింగరేణి కార్మికులకు ఇవ్వడానికి సింగరేణి సి అండ్ ఎం డి ఎన్. శ్రీధర్, డైరెక్టర్ (పా) శ్రీ బలరాంను టీబీజీకేస్ అగ్రనేతల త్రయం వారిని కోరి, ఒప్పించినట్టు తెలిపారు. కోల్ ఇండియాలో జాతీయ సంఘాల నేతలు కోలిండియా కార్మికులకు సెప్టెంబర్ నెల జీతాలు ఇప్పించలేకపోతున్న విషయాన్ని, టీబీజీకేఎస్ సాధించిన ఘనతను కార్మికులు గుర్తెరగాలన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్, యూత్ ప్రెసిడెంట్లు, ప్రధాన కార్యదర్శుల నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అస్రార్ కురేషి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఫజల్ సమక్షంలో సోమవారం కాళేశ్వరం గ్రామ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ సమద్, కాలేశ్వరం గ్రామ మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ గా మహమ్మద్ రయాన్ ఖాన్, మండల మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ ఫరీద్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఇర్షాద్, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సలావుద్దీన్, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి గయాజ్ ఖాన్, జిల్లా మైనార్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ షేక్ జానీ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బందెల సత్తమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కమిటీ అధ్యక్షులు షకీల్, మెంగాని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు అండగా ఉండాలి : టి మాధవి

నవతెలంగాణ-ములుగు

వయోవృద్ధులకు కుటుంబ పరంగా, సామాజిక పరంగా అండగా ఉండాలని జిల్లా సీనియర్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి మాధవి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వయోవృద్ధుల శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. టి మాధవి హాజరై మాట్లాడుతూ.. చాలా మంది వృద్ధాప్యంలో ఆలనా, పాలన కరువై దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని, వారికి వయోవృద్ధుల సంక్షేమ చట్టం ప్రకారం అండగా ఉంటుందని చెప్పారు. సంరక్షణలో ఎలాంటి వివక్షతకు, ఇబ్బందులకు గురైన తక్షణమే సంబంధిత శాఖ దృష్టికి తీసుకొస్తే చట్ట పరంగా వారికి దక్కాల్సిన హక్కులు, బాధ్యతలు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తెచ్చినట్లు చెప్పారు.



గత దశాబ్దికాలంలో సంభవించిన సామాజిక, ఆర్థిక మార్పులు, భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తుండటంతో వలసలు పెరగడం, ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై చిన్న చిన్న కుటుంబాలుగా మారడం, తరువాతి తరాలకు పెద్దవారితో సాన్నిహిత్యం లోపించిందన్నారు. దీంతో కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని నిస్సహాయ స్థితిలో వృద్ధులు ఉన్నారని అన్నారు. జీవిత భాగస్వామిని కోల్పోయిన వారు, పిల్లలు లేని వారి పిరిస్థితి దారుణంగా ఉందన్నారు. వృద్ధులకోసం కొన్ని ప్రత్యేక చట్టాలున్నాయని, వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని స్పష్టం చేశారు. పెద్దవారికి అవసరమైన పోషణ, సంరక్షణ విషయాలలో సులభమైన వేగవంతమైన న్యాయాన్ని అందించేందుకు సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు. వయోవృద్ధులకు ఈ చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాంటి వారికి అందరూ అండగా ఉండాలన్నారు. అనంతరం వయో వృద్ధులను సత్కరించారు. బొసని రామ్మూర్తి, చాగం ఐలయ్య జిల్లా వయోవద్ధుల సంక్షేమ సంఘ ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో వయోవృద్ధులకు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఈపీ ప్రేమలత, మంగంపేట వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు కోమరిగిరి సామ్రాజ్యం, వయోవృద్ధుల సంక్షేమశాఖ సిబ్బంది ఎం నాగేంద్ర, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాల శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ-ములుగు

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 7, 8, 9 తేదీల్లో మంగపేట మండల కేంద్రంలో జరిగే ములుగు, భూపాలపల్లి, మహబూబాద్ జిల్లాల శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ తెలంగాణ వస్తే బతుకులు మారుతాయన్న ప్రభుత్వం విద్యార్థులకు కేజీ నుంచి పిజీ వరకు అమలు చేస్తానని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్ర వ్యాప్తంగా రాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం అమలు చేస్తా అని ఇప్పటివరకు అమలు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. పెరిగిన ధరల కనుకూల్లంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భైరస్, బాలు, మందపల్లి స్వామి, మాతంగి మోహన్, రవితేజ, బాలు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో

ప్రభుత్వాలు విఫలం

టీయూ డబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దేశంలో రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అన్నారు సోమవారం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు ఇచ్చిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐజేయు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనిలోగల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ .. దేశంలో మీడియా వ్యవస్థకి రక్షణ లేకుండా పోతుందని ప్రభుత్వాలు ఎన్నో మారినా కూడా మీడియా రక్షణ చట్టాలు తీసుకురావడంలో విఫలం చెందారని ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని మీడియా రక్షణ చట్టాలను అమలుపరిచే విధంగా జీవోను తయారుచేసి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని దీంతోపాటు కలిగిన జర్నలిస్టులందరికీ కూడా రైల్వే పాసులను పునరుద్ధరించాలని అన్నారు. దేశంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల డిమాండ్లను నెరవేర్చుకుంటామని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శామంతుల శ్యామ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్ టెంపుల్ అధ్యక్షులు సాంబయ్య, సీనియర్ రిపోర్టర్ రాళ్ల బండి శ్రీనివాస్, ఐలయ్య, తాల్లపల్లి సమ్మయ్యగౌడ్, పల్నాటి రాజు, రమేష్,మల్లేష్,రడపాక రమేష్, మహేందర్, దూళం రవి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్/ములుగు

మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సోమవారం 13వరోజు గాంధీ జయంతి సందర్భంగా వినూత్న రీతిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. కొరిమి సుగుణ హాజరై మాట్లాడారు. కేరళ తరహాలో మధ్యాహ్న భోజన కార్మికులకు రోజుకు రూ.600 వేతనం చెల్లిం చాలని, వంట గ్యాస్, కోడిగుడ్లు సరుకులను, ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. వంటలు వండి పెడుతున్న కార్మికులకు ప్రభుత్వం ప్రమాదం జరిగిన కార్మికులకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు. పెంచిన



వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధికార ప్రతినిధి మెరుగు రమేష్, వంట కార్మికులు వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య, రజిని, రజిత, సరస్వతి, సుగుణమ్మ, పుష్ప, పద్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

వంట కార్మికుల నిరసన..

ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం 13వ రోజు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల



రవీందర్ పాల్గొని మాట్లాడారు. పెంచిన వేతనాలను పెండింగ్ బిల్లులను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మె కొనసాగుతూనే ఉంటుందన్నారు. జేరిపోతుల పైడి బాబు, ముత్యాల రాజు, యాకూబ్, సంఘం రాష్ట్ర సమితి సభ్యులు పోరెడ్డి ప్రమీల, జనగాం శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, రాధ, సరోజనం నిర్మల, కుమారి, సరోజన, రాధ, స్వరూప, మరియమ్మ ,ప్రమీల, సరిత, నరసమ్మ కీర్తన రామ కవిత ,లక్ష్మి, లక్ష్మి ,ఎల్లక్క రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.



దాబా' నిర్వాహకుల ఇష్టారాజ్యం !

పారిశుధ్యానికి తూట్లు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రమైన మంగపేట కమలాపురం గ్రామాల మధ్య ప్రధాన రహదారి పక్కన ఉన్న దాబాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యహరిస్తున్నారు. దాబాలో తిన్న బిర్యాని పొట్లాలు, భోజనం చేసిన విస్తారాకులు, ఇతర వ్యర్థ పదార్థాలను మంగపేటలోని దొంగల ఒర్రె ప్రాంతంలో ప్రధాన రహదారి పక్కన పెద్ద ఎత్తున పడేస్తున్నారు. కుళ్ళిన వ్యర్థ పదార్థాలతో దుర్గంధం వెదజల్లు తోంది. దీంతో కమలాపురం, మంగపేట గ్రామాల మధ్య ప్రయాణికులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు భారత ప్రభుత్వం స్వచ్ఛతాహి అంటూ గ్రామాల్లో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలుకుతుంటే మరో వైపు దాబా నిర్వాహకులు నిబంధనలకు తూట్లు పెడుతున్న పరిస్థితి. డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్ వంటి విషజ్వరాలు మండలంలో తీవ్ర స్థాయిలో వ్యాపించడానికి పారిశుధ్యలోపమే కారణమని ప్రజలు మొత్తుకుంటుంటే అవేమి పట్టించుకోకుండా వ్యర్థాలను రోడ్ల పక్కన పడవేయడం ఎంత వరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దాబా నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



కేటికే ఓసీ-2 గనిలో స్వచ్ఛత 3.0 కార్యక్రమం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛత 3.0 కార్యక్రమంలో భాగంగా సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసి-2 గనిలో సింగరేణి అధికారులు సోమవారం స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 2వ తేదీ నుండి తేదీ 31. 10. 2023 వరకు స్వచ్ఛత 3.0 ను సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి పూనుకున్నది అందులో భాగంగా సోమవారం స్థానిక కేటీకే ఓసీటు గనిలో స్వచ్ఛత 3.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు హాజరయ్యారు. మొదటగా అధికారులు స్వచ్ఛత పక్వాడ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఓసీ టు గని ప్రదేశాల్లో నిలువ ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించారు. కార్మికులు, ఉద్యోగుల పని ప్రదేశాలన శుభ్రంగా ఉంచాలని, వ్యాధుల బారిన పడకుండా అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని జీఎం శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ-టు జీఎం బండి వెంకటయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ టి వెంకటరామి రెడ్డి, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, డీజీఎం (పర్సనల్), గని మేనేజర్ బిక్షమయ్య, సివిల్ (ఈఈ) బాల రాజు, ఎన్విరాన్మెంట్ అధికారి బి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.



వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలి

బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొగిల మహేష్

నవతెలంగాణ- ములుగు

కొంతమంది కాంగ్రెస్ నాయకులు జెడ్పీ చైర్‌పర్సన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, రాష్ట్ర రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఆ ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబూత కల్పనలతో ప్రజలను మభ్య పెట్టే పార్టీ అని అన్నారు. వాటిని నియోజకవర్గ ప్రజలు నమ్మరని అన్నారు. అభివృద్ధి మీద చర్చ జరగకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దు అన్నారు. పనిచేసే కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి బడే నాగజ్యోతిని గెలిపించాలని కోరారు. ఓటమి భయంతో సతీష్ రెడ్డి మీద వ్యక్తిగత దూషణలకు దిగడం విడ్డూరమని అన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేయవలసిన గిరిజన యూనివర్సిటీని కెసిఆర్‌కి ఆ క్రెడిట్ చెందకుండా అసత్యమైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు భూమి కేటాయించలేదని అనడం విడ్డూరమని అన్నారు. మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్, జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, దివంగత కుసుమ జగదీష్ ములుగు జిల్లా ప్రజా ప్రతినిధుల పోరాటం ద్వారానే గిరిజన యూనివర్సిటీని ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పుర్రి స్వరూప, వావిలాల రాంబాబు, గరిగే నర్సింగరావు, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ- మహదేవపూర్

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మహదేవపూర్ లోని హైస్కూల్‌లో సోమవారం కంటి శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వచ్చినవారికి, చిన్నపిల్లలకు అన్నదానం చేశారు. అనంతరం చైర్మన్ ఆయిలి మారుతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మా ఫౌండేషన్ తరపున కంటి ఆపరేషన్ ఉచితంగా చేపించి అద్దాలు ఇస్తానని హామీ ఇచ్చారు.



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

ఐజేయూ ఆధ్వర్యంలో ఆందోళన, నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-మల్హర్ రావు

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకుని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, టియుడబ్ల్యూజె రాష్ట్ర,కమిటీ పిలుపు మేరకు భూపాలపల్లి జిల్లా కమిటి ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్,తహసీల్దార్ కార్యాలయాల ముందు ఆందోళన, నిరసన,ధర్నా కార్యక్రమాలు చేపట్టి గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ మాట్లాడారు దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని,మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుధించాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మన్,ఉపాధ్యక్షుడు బుర్ర సుధాకర్, జిల్లా ఈసీ మెంబర్ చొప్పరి రాజు, రాగం కుమార్, మల్కా కార్తీక్, చొప్పరి రాజయ్య, ఐత వినయ్ పాల్గొన్నారు.


మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

గాంధీ విగ్రహంతో పాటు కలెక్టర్ కార్యాలయంలో వినతి

నవతెలంగాణ-ములుగు

మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని టియుడబ్ల్యూ జే(ఐజేయు) ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు బేతి సతీష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం యూనియన్ నాయకులు, సభ్యులు ములుగు లోని ప్రధాన రహదారిపై ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం తో పాటు కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బేతి సతీష్ మాట్లాడారు.. దేశంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. అక్రెడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాస్ లను పునరుద్దరించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. జర్నలిస్టులకి ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. దాడుల వ్యతిరేక కమిటీ చైర్మన్ జాలిగం శ్రీనివాస్, యూనియన్ జిల్లా కోశాధికారి, బైకాని నట్రాజ్, జిల్లా సహాయ కార్యదర్శి చుంచు రమేష్ చిన్న పత్రికల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేతిరి బిక్షపతి,యూనియన్ నాయకులు భూక్య సునీల్,కిరణ్, అబ్దుల్ అజీజ్ , పడమటింటి నగేష్, మాట్ల సంపత్, సుంకరి సంపత్ రావు, రమేష్, రాజు వర్ధన్,అబ్దుల్ ఆజీమ్, శరత్ కుమార్, సజన్,వెంకన్న , బద్రి, సతీష్ గౌడ్, పొన్నాల స్వామి జలీల్,నందు,సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.





వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత

ఏటూరునాగారం ఎఫ్‌డీఓ

అనూజ్ అగర్వాల్(ఐఎఫ్ఎస్)

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని అడవులను కాపాడుకోవాలని ఏటూరునాగారం అటవీశాఖ ఎఫ్‌డీఓ అనూజ్ అగర్వాల్(ఐఎఫ్ఎస్) అన్నారు. 69వ వన్యప్రాణి సప్త వారోత్స వాలలో భాగంగా సోమవారం అటవీశాఖ కార్యాలయం వద్ద బైక్ ర్యాలీని ఎఫ్‌డీఓ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని వన్యప్రాణుల ప్రాంతాలకు ప్రత్యేకమైన చట్టం ఉందని, అడవులు, వన్యప్రాణులు, జంతువులను కాపాడాలన్నారు. ఎవరు కూడా వాటిని హాని తలపెట్టిన కఠినమైన శిక్షలుంటాయన్నారు. అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల రక్షణ చట్టాలు, మొక్కల పెంపకం అనే అంశాలపై వారం రోజుల పాటు ప్రభుత్వ పాఠశాలల్లో పలు రకాల పోటీలను నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. మన ప్రాంతంలో అందమైన పర్యాటక ప్రాంతాలున్నాయని, వాటిని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. విధి నిర్వాహణలో అసువులు బాసిన అటవీశాఖ ఉద్యోగులకు స్థానిక సర్పంచ్ రామ్మూర్తి కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రేంజ్ అధికారులు నరేందర్, డీఆర్ఓలు అఫ్సరున్నీసాబేగం, ప్రహ్లాద్, సాంబయ్య, ఎఫ్ఎస్ఓలు, రవీందర్, రవి, బీట్ అధికారులు రవికాంత్, జ్యోతి, సుమలత, మనోహరరాణి, శ్రీను, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రపంచ వారసత్వ సంపదను పరిరక్షించుకుందాం : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ- ములుగు

ప్రపంచ వారసత్వ సంపద అయిన రామప్ప పరిరక్షణను ప్రతి ఒక్కరం కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్-2023 వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్ అనే థీమ్‌తో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ (డబ్ల్యూహెచ్‌వి) 2023ను సోమవారం రామప్పలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం 2 అక్టోబర్ 2023 నుండి 13 అక్టోబర్ 2023 వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అతిధిగా ఎస్పి గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్‌కుమార్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫసర్ ఎం పాండురంగరావు హాజరయ్యారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ శ్రీధర్ రావు హాజరై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ... ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయడం ఒక ప్రత్యేకమైన అనుభవం అన్నారు. డబ్ల్యూహెచ్‌విలో మాతో చేరండి అనే నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ కన్వెన్షన్ యొక్క 50వ వార్షికోత్సవం సందర్భంగా డబ్ల్యూహెచ్‌వి (వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్) 2023 ప్రాజెక్టులో యువకులు, సంఘాలు, సైట్ మేనేజర్‌లను కలుపుకొని సమాజాలను నిర్మించడంలో పాల్గొంటాయని, వరల్డ్ హెరిటేజ్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ వారసత్వం,స్థితిస్థాపకత, మానవత్వం, ఆవిష్కరణలకు మూలంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు.



మేరు సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా మేరు సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అడుహాక్ కమిటీ కన్వీనర్, జిల్లా ఎన్నికల పరిశీలకుడు తాళ్ల సంపత్ కుమార్ మేరు, ములుగు జిల్లా ఎన్నికల అడహాక్ కమిటీ కన్వీనర్ గూడూరు బాలాజీ మేరు, ఎన్నికల అధికారులు పెండ్యాల హరిప్రసాద్ మేరు, గట్ల రమేష్ మేరు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మేరు సంఘం అడహాక్ కమిటీ కన్వీనర్, జిల్లా ఎన్నికల పరిశీలకుడు తాళ్ల సంపత్ కుమార్ మేరు మాట్లాడుతూ... జిల్లా మేరు సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా నన్నే లక్ష్మణ్ మేరు ,ప్రధాన కార్యదర్శిగా కీర్తి రాజు మేరు, కోశాధికారిగా పాడిశెట్టి రవీందర్ మేరు, ఉపాధ్యక్షులుగా కొండ విజయ్, గట్ల రవి, ముప్పిడి శ్రావణ్‌కుమార్, కర్నె రతన్, పాడిశెట్టి వినయ్‌కుమార్‌తోపాటు కార్యదర్శులను, నిర్వాహక కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ములుగు జిల్లా మేరు సంఘం నాయకులు గట్ల సదానందం, ప్రకాష్, సుధాకర్, తిరుపతి, రమేష్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-దంతాలపల్లి

మహాత్మా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉమా వారి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమా, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వల్లాద్రి మల్లారెడ్డి, మండల పంచాయతీ అధికారి అప్సర్ ఫాషా, రమేష్, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : అహింసా మార్గాన్ని ప్రబోధించిన మార్గదర్శి బాపూజీ,సత్యాగ్రహాన్ని ఆయుధంగా మలిచి, పోరాటం చేసిన మహాత్ముడు గాంధీజీ అని ఇనుగుర్తి భారాస గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో ఇనుగుర్తి గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణంలో గల గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్,కేసముద్రం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మాజీ మండల యూత్ అధ్యక్షుడు కూటికంటి మధు గౌడ్, యూత్ అధ్యక్షులు, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ దార్ల భాస్కర్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల భిక్షపతి, వార్డ్ సభ్యులు మల్లెపాక రమేష్, పప్పుల యాకన్న, మండల ముఖ్య నాయకులు పప్పుల వెంకన్న, నవనందుల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఎండి అమీర్, మండల యూత్ నాయకులు తమ్మడపెల్లి పవన్, పప్పుల శ్రీశైలం,పెండ్లి మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్, బూర రజినీకాంత్, బూర రాజేష్, కురెల్లి నాగరాజు, చీదురు రాము, దేవులపల్లి మల్లయ్య, బేతమల్ల మనోజ్, నాగెల్లి మురళి, తమ్మడపల్లి సురేష్, తమ్మడపెల్లి ఏసు, మల్లెపాక సుమన్ పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ సేవలను ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కురెల్లి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం చేయడం కోసం రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైర్ అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గుజ్జునూరి బాబురావు, జిల్లా సహాయ కార్యదర్శి కాలేరు శివాజీ, జిల్లా యూత్ కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఓర్రె కవిత, ఇనుగుర్తి గ్రామ ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న, చిన్న ముప్పారం అధ్యక్షులు కామినేని సురేష్, చిన్న నాగరం అధ్యక్షులు తమ్మనపల్లి సతీష్, టౌన్ యూత్ అధ్యక్షులు గండు అజయ్ గౌడ్, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు నద్దునూరి ప్రశాంతి యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జాన్మియా, సింగిల్ విండో డైరెక్టర్ నునావత్ శ్రీను, చట్టబోయిన యాకన్న, బానోతు వీరన్న, కొట్టం రామ్, సంతోష్ జిల్లా, మండల, గ్రామ అధ్యక్షులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

గూడూరు : మండలంలో తాసిల్దార్ కార్యాలయం, వివిధ పార్టీల ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఏం.అశోక్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో డిటి త్రినాథ్ రెడ్డి కార్యాలయ సిబ్బంది, గూడూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ నునావత్ రమేష్, బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఐలబోయిన సమ్మక్క, గూడూరు టౌను టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీదురు వెంకన్న, రైతు కోఆర్డినేటర్ సంపంగి రామచంద్రన్న, మాజీ టౌన్ అధ్యక్షులు ఎదునూరు వెంకన్న, గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నునవత్ రమేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎండి యాకుబ్ పాషా. గూడూరు మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, గూడూరు టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాలు నాయక్, వార్డు మెంబర్లు గోపగాని యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలమందల శ్రీనివాస్, రసమల్ల రాములు, పంజర బోయిన శ్రీనివాస్‌లు పాల్గొన్నారు

మట్టేవాడ గ్రామంలో...

గాంధీ జయంతి పురస్కరించుకొని ఆశ్రమ ఉన్నత పాఠశాల ఊట్ల మట్టేవాడలో పాఠశాల ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఈరులాల్, గ్రామ పటేల్ రేగా వెంకటేశ్వర్లు, కరోబార్ హరీబండి, లక్ష్మయ్య, పల్లె దవఖాన డాక్టర్ నరేష్, హెచ్‌డబ్ల్యు దారం శ్రీనివాస్, రేగ వెంకన్న, ముయ్యబోయిన వెంకన్న, ఉపాధ్యాయులు రేగా పాపారావు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, ఏఎన్ఎం కవిత పాల్గొన్నారు.

మహబూబాబాద్ : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సోమవారం మానుకోట కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పోలిక కిరణ్ సాయి, ఘనపురపు అంజయ్య, వంశీ నాయక్ పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు తోట వెంకన్న, నీరుటి లక్ష్మీనారాయణ, షేక్ రియాజ్ అన్సారి, అల్లం గణేష్, పిండాల రాందాస, భానోతి వెంకన్న, పిట్టల నవీన్, ఎండి అరుణ్ చాంద్, భాస్కర్, సతీష్, భరత్ పాల్గొన్నారు.

బయ్యారం : మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, ఉప్పలపాడు సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, గ్రామశాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, రాసమళ్ల నాగశ్వర్ రావు, బండి యాదగిరి గౌడ్, సాంబ శివరావ్, గౌరీశెట్టి వెంకన్న, తిరుమల సుధాకర్ రెడ్డి, కొయ్యగురి రామకృష్ణరెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్యనారాయణ, సామ్యా, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల ఆర్యవైశ్య పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ వోలం చంద్రమోహన్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు తోనూపునూరి వేంకటేశ్వర్లు, మండల సెక్రటరీ కూరేలి సతీష్, మండల కోశాధికారి బచ్చు లక్ష్మి నారాయణ, ఆర్య వైశ్య జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చు పరమే శ్వర్, ఆర్యవైశ్య జిల్లా ఉపాధ్యక్షుడు వోలం మురళీ, ఆర్యవైశ్య తేరాల సమ్మయ్య, వోలం గోవర్ధన్, బిజ్జల వేంకటేశ్వర్లు తోనూపునూరి జగదీష్ శ్రీరాం కిరణ్, తాడ్విశేటి రవీందర్, సామ ప్రసాద్, మంచన పవన్ చిదురాల వేంకటేశ్వర్లు కొల్లూరి రమేష్ పుల్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : గాంధీ జయంతి వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. చిట్యాల గ్రామంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ఈదురు మంజుల, మాజీ వార్డు సభ్యులు కొయ్యేడి వీరయ్య, కొయ్యేడి రాంమూర్తి, కొయ్యేడి రామక్క, నాయకులు మొగులగాని హరీష్, వల్లపు పరమేష్, కోతి రాజు, కొల్లూరి నారాయణ, గౌడ సంఘం అధ్యక్షుడు రాయిపెల్లి సత్యనారాయణ, రమేష్, ఆవుల సత్యనారాయణ పాల్గొన్నారు.

మరిపెడ : బ్రిటిష్ సామ్రాజ్యవాదం నుండి దేశాన్ని రక్షించుకోవడం కోసం అహింస మార్గాన మహాత్మా గాంధీ చేసిన పోరాటం అభినందనీయమని వారి ఆశయాలు అమలు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. సోమవారం మరిపెడ, అర్బన్ అండ్ రూరల్ ప్రాంతాలలో వివిధ ప్రభుత్వ కార్యాలయం ముందు గాంధీజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహానికి ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజవత్ శారద రవీందర్, మాజీ ఎంపీపీ వెంకన్న,తో కలిసి నవీన్ రావు, గాంధీ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. మరిపెడ విలేజిలో గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, జేఏసీ మాజీ నాయకులు మెంచు అశోక్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీషలతో కలిసి ఆయన నివాళులర్పించారు. అట్లాగే మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు, కార్యాలయ సిబ్బంది మున్సిపల్ కార్మికులు గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, పట్టణ వ్యాపారస్తుల సంఘం, వివిధ వర్తక సంఘాలకు చెందిన పలువురు వ్యాపారస్తులు గాంధీకి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు, సీనియర్ నాయకులు ఉప్పుల వెంకటేశ్వర్లు మచ్చ వెంకట్రా నరసయ్య,, బొనగిరి సురేష్, కే మధు, వెంకన్న, ఉల్లి శ్రీనివాస్, జర్నలిస్టు సంఘాల నేతలు, అంగన్వాడి టీచర్ యూనియన్ నాయకురాలు రమాదేవి, రాములక్క, పుష్ప, జ్యోతి, తోటి అంగన్వాడి మహిళా టీచర్లతో కలిసి గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

కురవి : గాంధీ జయంతి వేడకలను సోమవారం మండల కేంద్రంలోని జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో 'సేవ్ జర్నలిజం' అనే నినాదంతో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టియు డబ్ల్యుజే (ఐజేయూ) జర్నలిస్టుల సంఘం జిల్లా దాడుల కమిటీ కోకన్వీనర్ బేతమల్ల సహదేవ్, మండల అధ్యక్షులు గుంటి సురేష్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇంటి స్థలాలతోపాటు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణచందర్ రావు,మండల కార్యదర్శి ప్రమోద్ నాయక్, వీరన్న,బాలు నాయక్, వెంకట్ రెడ్డి, నరసయ్య, గణేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో......

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నారాయణ రాజేందర్ కువార్ పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, కత్తి వెంకన్న, నల్లెల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, కామెండ్ల ఆనందం, చిన్నం గణేష్, మరియాల లచ్చయ్య, తరాల వీరభద్రం, బి.బాలాజీ, లింగ, తరాల వీరన్న, పొట్టబత్తిని వీరన్న, మేరె వెంకటేశ్వర్లు, లాల నాయక్, బెడద విశ్వనాథం, యాకయ్య, పాషా, డిజె సైదులు, జగదీష్, బుక్క రాజు, చిన్నం శ్రీనివాస్, బూర్గుల కృష్ణ, కర్నాటి మోహన్ రావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించినట్లు మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేదల యాదవరెడ్డి, మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్ పట్టణ అధ్యక్షుడు రత్నపురి యాకయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్ జాటోత్ వీరన్న నాయక్, గడ్డం అరుణ్ కుమార్, సట్ల యాకయ్య, ఆకుల కొమురయ్య, ఎడ్ల మామిడాల లోకేష్, గుగులోతు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : మండలంలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పినిరెడ్డిగూడెంలో గ్రామ పంచాయతీ అధ్వర్యంలో గాంధీజీ చిత్ర పటానికి సర్పంచ్ నూనావత్ జ్యోతి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు కె.మహేశ్వరావు, ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి, జి.లలిత,గ్రామస్థులు నరసింహ, వెంకటేశ్వర్లు, నాగమణి, పి.శ్రీనివాస్, మాధవి, శంకర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధ్వర్యంలో...

గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక గాంధీ పార్క్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి అ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసిలు గుండె బోయిన నాగమణి, మాళోత్ వెంకట్ లాల్, నాయకులు టి.కృష్ణ, షంషాద్ బేగం, సుందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

30 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-దంతాలపల్లి



అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. మండలంలోని తూర్పు తండాలో సోమవారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు తూర్పు తండాలో పిడిఎస్ బియ్యం టిఎస్ 08 యుజె 2668 గల వాహనంలో కలెక్షన్ చేసుకుని వెళుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం మేరకు పోలీసులు వెళ్లి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుబడ్డవారిని విచారించగా కొడకండ్ల గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, బొమ్మల రామవరం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దంతాలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మొత్తం ఏడుగురు వ్యక్తులు, దీరావత్ నవీన్, ధరావత్ సురేష్, దీరావత్ రాజేష్, ధరావత్ వెంకటేష్, ధీరావత్ సురేష్, సందు ఐలయ్య, గుగులోతు సంతులుగా గుర్తించి, వారు ప్రజల నుండి తక్కువ దరకు బియ్యం కొనుక్కుని వెళ్తుండగా 30 క్వింటాలు బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందని అన్నారు. వాటి విలువ సుమారు 60 వేల రూపాయలుగా ఉంటుందని, బియ్యం తరలిస్తున్న వాహనంతో పాటు టిఎస్ 27 డి 5380 గల పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బి.తార చంద్, హెడ్ కానిస్టేబుల్లు ప్రకాష్ రెడ్డి, జెన్నయ్య, యాకయ్యలు ఉన్నారు.

కార్యకర్తల అభిప్రాయం లేకుండా కమిటీలు వేయడం సరైంది కాదు : కాంగ్రెస్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల ఎవరి అభిప్రాయం లేకుండా సొంత నిర్ణయంతో గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక చేయడం సరైంది కాదని యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నా బోయిన శ్రీనివాస్, ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల మల్లేష్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జిల్లా యాకయ్య, మైనార్టీ జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ మండల కమిటీ పై ఆగ్రహ వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సుమారు 20 మంది కార్యకర్తలు సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు.ఎక్కడో కూర్చొని దొంగ చాటుగా గ్రామ అధ్యక్షుడు నియమించినట్లు మండల కేంద్రంలో ప్రకటించడం ఎంతవరకు సమంజసంమని వారు ప్రశ్నించారు. మీరు పార్టీ అభివృద్ధికి పని చేస్తున్నారా..? లేదా పార్టీనీ కుంగ తీసేందుకు ప్రయత్నం చేస్తున్నారా..? వారు ప్రశ్నించారు. ఎన్నిక చేసిన గ్రామ శాఖ అధ్యక్షుని రద్దు చేస్తున్నామని పాత కమిటీని కొనసాగిస్తున్నామని వారు ఏకాగ్రీవంగా తీర్మానం చేసుకున్నామని తెలిపారు. ఇప్పటికైనా మండల కమిటీ జిల్లా కమిటీలు గ్రామస్థాయిలో కార్యకర్తలను అందర్నీ కలుపుకొని కమిటీలు వేసి పార్టీ అభివృద్ధి కృషి చేయాలన్నారు. లేనియెడల పార్టీని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు తాళ్ల సతీష్, ప్రధాన కార్యదర్శి పెరుమళ్ళ ప్రదీప్, కార్యకర్తలు నల్లమాస అంజయ్య, పెరుమండ్ల మహేష్, సింగారపు సుజిత్, పిడుగు పెరుమాండ్ల మహేష్, సింగారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి బీఆర్ఎస్ అధ్యక్షుడిగా సత్యనారాయణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల వెంకటగిరి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా సొల్లేటి సత్యనారాయణను నియమిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ తెలిపారు. ప్రస్తుత అధ్యక్షుడు బాలరాజ్ అనివార్య కారణాలవల్ల పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనలేనీ పరిస్థితి నెలకొనడంతో ఎన్నికల నేపథ్యంలో గ్రామ పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు సత్యనారాయణను పాత అధ్యక్షుడు బాలరాజ్ సమ్మతితో, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సూచన మేరకు తాత్కాలికంగా సత్యనారాయణను గ్రామ పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు నజీర్ అహ్మద్ తెలిపారు. గ్రామస్తులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
8
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం అక్టోబర్ 03, 2023 www.navatelangana.com

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంకు చెందిన పిడుగు బాపు మాతృమూర్తి పోషక్క, చాగర్ల బుచ్చయ్య, రౌతు వసంత్ ఇటీవల మృతిచెందారు. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడప లక్ష్మి నారాయణ, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య,తోట వెంకన్న, సమ్మయ్య, మధు, మురళి, శ్రీనివాస్, డోలి అర్జయ్య, తదితరులు ఉన్నారు.

చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ



నవతెలంగాణ-మహాముత్తారం

గాంధీ జయంతిని పురస్కరించుకుని మహా ముత్తారం మండలం యామన్‌పల్లి ప్రధాన కూడలిలో కూరగాయలు అమ్ము కునే చిరువ్యాపారులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ట్రస్ట్ ఫౌండర్ మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాలమేరకు గొడుగులను పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు కాల్వచర్ల రాజు, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, పెగడపల్లి మాజీ సర్ప ంచ్ శ్రీరామ్ నాయక్, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ మెండా వెంకటస్వామి, మంథని నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు పెరటి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు పిల్లమర్రి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

11వ వేజ్ బోర్డు విషయంలో అధికారుల కుట్రలు తిప్పి కొట్టాలి

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెరగట్టయ్య



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

11వ వేజ్ బోర్డు విషయంలో సింగరేణి అధికారులు పన్నుతున్న కుట్రను సింగరేణి కార్మికులంతా ఐక్యంగా తిప్పి కొట్టాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య పిలుపునిచ్చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతల రాజు భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11వ వేజ్ బోర్డు పెరుగుదల విషయంలో అధికారుల కంటే కార్మికులకు ఎక్కువ వేతనాలు వస్తున్నా యంటూ కోర్టును ఆశ్రయించిన అధికారుల సంఘం నాయకులు కార్మికుల వేతన పెరుగుదలను రద్దుచేయాలని కోర్టు స్టే తీసుకురావడాన్ని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఖండిసోందన్నారు. కోల్ ఇండియా కార్మికులతో పాటు సింగరేణి కంపెనీలో కార్మికులు వేలకోట్ల రూపాయలు లాభాలుగా తీసుకొ స్తున్నారని అన్నారు. కార్మికులకు 5 సంవత్సరాలకు ఒకసారి వేతన పెరుగుదల ఉంటుందని, కార్మికులకు 19 శాతం నుండి 25 శాతం మాత్రమే పెరుగుదల ఉంటుందని, అధికారులకైతే 10 సంవత్సరాలకు ఒకసారి 100శాతం వేతనాల పెరుగుదల ఉంటుందన్నారు. విజ్ఞతతో ఆలోచించి కోర్టులో కార్మికుల వేతనాల విష యంలో వేసిన కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే సింగరేణి కార్మిక వర్గం సమ్మెకు కూడా వెనుకాడదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు కాసర్ల ప్రసాద్ రెడ్డి,నామాల శ్రీనివాస్, హెచ్ఎంఎస్ నాయకులు పోతుల నరసయ్య,సిహెచ్ .చంద్రశేఖర్, జయశంకర్, శ్రీధర్, మధుకర్, చందు ఐఎఫ్టియు నాయకులు బుర్రి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి భవన నిర్మాణ స్థలం కబ్జా కాదు..

ప్రభుత్వం ఇచ్చిందే : రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

రెడ్డి సంక్షేమ సంఘం భవనం నిర్మిస్తున్న స్థలం కబ్జా చేసింది కాదని, ప్రభుత్వం తరపున స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్ని కుల సంఘా లకు ఇచ్చిన విధంగానే తమకు 20 గుంటల భూమిని కేటాయించినట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. సోమవారం అక్టోబర్ 2 గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల తిరుపతిరెడ్డి, జేఏసీ చైర్మన్ మామిడాల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్య క్షులు బైరెడ్డి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మిలీనియం క్వార్టర్స్ వద్ద 387 సర్వే నెంబర్‌లో తమకు రాష్ట్ర ప్రభుత్వం 20 గుంటల భూమిని కేటాయిం చిందన్నారు. ఆ భూమిలో రెడ్డి కమ్యూనిటీ భవనాన్ని సేకరించిన విరాళాలతో భవన నిర్మాణం చేపట్టామన్నారు. దీనిని చూసి కొందరు ఈ భూమి కబ్జాకు గురైందని, అనుమతులు లేకుండా కట్టడాలు కడుతున్నారని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ...

నవతెలంగాణ-ములుగు

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ, గడప, గడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం 2వ రోజు సోమవారం కొనసాగింది. మండలంలోని బండారుపల్లిలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామిలు అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ పాల్గొని ఆరు గ్యారంటీ పథకాలపై వివరించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు లు కుక్కల నాగరాజు,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,మాజీ సర్పంచ్ అశోక్,గ్రామ కమిటీ అధ్యక్షులు రాజన్నపట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏళ్ళావుల అశోక్,వార్డు సభ్యులు చుంచు రవి,కిషన్ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు అరెస్ట్... నియంతల కుట్ర

టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్ధన్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

టీడీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అప్రాజస్వామిక నియంతల కుట్ర అని టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ మొక్కిరాల జనార్దన్‌రావు అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని భూపాలుపల్లి పట్టణ కేంద్రంలోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద చంద్రబాబు నాయుడుకి సంఘీభావంగా సత్యాగ్రహ దీక్ష చేపట్టా రు. ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు పై ఎవరెన్ని కుట్రలు చేసిన ఎన్ని నిర్బంధాలు విధించినా జైలు నుండి బయటకు వచ్చి మళ్లీ ప్రజాసేవకై అంకితం అవుతారని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ కు వ్యతిరేకంగా, ఆంధ్రాలో జగన్‌కు వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు ఉపాధ్యక్షులు అందే భాస్కరాచారి, వరంగల్ పార్లమెంటు కార్యనిర్వాక కార్యదర్శి మాచర్ల నగేష్, పార్లమెంట్ కార్యదర్శి కందుకూరి నరేష్, జిల్లా నాయకులు బంటుపల్లి పాల్గుణ , కుర్మ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల లోనిఎ స్సీ బాలుర హాస్టల్ లో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 28 మందిని పరీక్షించి అనారోగ్యం కలిగిన వారిలో ఇద్దరికి మలేరియా రాపిడ్ టెస్టులు చేసి రక్త నమూనాలు సేకరించారు. వివిధ అనారోగ్య సమస్యలు కలిగిన వారందరికీ మందులు పంపిణీ చేశారు. హాస్టల్ లో పరిసరాల పరిశుభ్రత, దోమలు విజృంభించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లపై వివరించారు. మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ ఇమ్రాన్, హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం వెంకటమ్మ, వార్డెన్ ప్రతాప్ పాల్గొన్నారు.

కల్తీ మల్లయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని పంబాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసి రైతు కల్తీ మల్లయ్య ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని సామాజిక న్యాయవేదిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీఈ ఎట్టి వెంకన్న, సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షురాలు మడే పూర్ణిమ సోమవారం పరామర్శించి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎల్లబోయిన ఝాన్సీ రాంబాబు, మాజీ సర్పంచ్ కల్తీ లలిత నారాయణ, మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాలి కన్నయ్య, తోట సత్యం, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అర్హులను ఎంపిక చేయాలి

మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహదేవ్‌పూర్

ప్రభుత్వ పథకాల్లో లబ్దిదారుల ఎంపికపై అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని జాతీయ కాం గ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దళితబంధు, గృహలక్ష్మి, బీసీ బందు, మైనార్టీ బంధు పథకాలలో అర్హులను అధికారులు ఏ విధంగా గుర్తించడం జరిగిందో పూర్తి వివరాలు తెలుపుతూ జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అర్హులను అధికారులు గుర్తించి మండల అభివద్ధి అధికారుల ద్వారా లబ్దిదారులను విచారణ చేసి తుది జాబితా రూపొందించి లబ్ది చేకూర్చాలన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ -ములుగు

అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని,రిటైర్మెంట్ బెన్ఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ములుగులో అంగన్వాడీ ల నిరవధిక సమ్మె సోమవారం 22 వ రోజు కొనసాగింది. గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ అంగన్వాడీ హక్కులను కాలరాసే విధంగా, ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభు త్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ రాణి,రేణుక, భాగ్య లక్ష్మి, విజయ, సుమతి, అనసూర్య, కల్పన, రాధిక,సన, మానస, బాణమ్మ స్వరూప, అలివేలు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చిత్ర పటానికి ఆశాల వినతి

మంగపేట: పారితోషిక విధానానికి స్వస్తి పలికి తమకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆశ వర్కర్లు సోమవారం వినూత్న రీతిలో గాంధీ చిత్ర పటానికి వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 25న సిఐటియు ఆధ్వర్యంలో ఆశాలు చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి ఎనిమిది రోజులకు చేరుకున్నాయి. సోమవారం గాంధీ జయంతి కావడంతో ఆశాలు ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వినతి పత్రాన్ని గాంధీ చిత్ర పటానికి అందించి ప్రభుత్వ వైఖరి పై నిరసన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు నాగ మణి, దేవక్క, స్వరూప, వజ్ర, దేవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 28 నుంచి సమ్మెలో కూర్చున్నారు. వారి సమ్మె నేటితో 5వ రోజుకు చేరుకుంది. తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మెలోనే ఉంటామని సీఐటీయూ మహాదేవపూర్ మండల మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు శారద అన్నారు. 2022 మార్చి 15న ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా రూ.2000 పెంచనున్నట్లు ప్రకటించి జీఓ-8 విడుదల చేశారన్నార. కానీ కార్మికులు పెరిగిన జీతం ఇంతవరకు ఇవ్వలేదని, పెండింగ్ బిల్లులు కూడా విడుదల కావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో పెరిగిన వేతనాలకు బడ్జెట్ కేటాయించి చెల్లించాలని, పెండింగ్ బిల్లులు, గుడ్లకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఊరూరా గాంధీ జయంతి

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని ఊరురా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మండల పరిషత్ లో ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుదీర్, గ్రామపంచాయతీలో సర్పంచులు, ప్రభుత్వ కార్యాల యంలో అధికారులు మాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాసిం దేవి పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ అహ్మద్ పాషా మహమ్మద్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఎన్నిండ్ల ప్రదీప్, ఇనుముల సుధాకర్, గుండాల రఘు, ముత్యం రాజయ్య, శివాజీ, ముత్యం రాజు, ఎండి సర్వర్, ఎండి అక్బర్, సకినాల రఘు, సకినాల రవి, రమేష్, బాదావత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలో గాంధీ జయంతి వేడు కలను సోమవారం స్థానిక సర్పంచ్ మోటె ధర్మా రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్ర తినిధులు, అంగన్‌వాడి టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, జిపి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొ న్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

నవతెలంగాణ-ములుగు

మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఐ ఆపరేషన్స్ సంతోష్, పోలీస్ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్ఎస్ఐ సమ్మయ్య హెడ్ క్వార్టర్ సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఏటూరు నాగారం ఐటీడీఏ: మహాత్మగాంధీజీ ఆశయాలను కొనసాగిద్దామని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో గాంధీజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని బాపూజీ చిత్ర పటానిక పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏపీఓ వసంతరావు, ఎస్ఓ రాజ్‌కుమార్, ఏసీఎంఓ రవీందర్, పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్, సిబ్బంది ఆదినారాయణ, వెంకట్, కిరణ్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండలంలోని ప్రాజెక్టునగర్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో మహాత్మ గాంధీ జయంతిని ఉపాధ్యాయురాలు ఆర్.వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యాయులు పాయం వెంకటయ్య పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ జయంతిని ఎంపీటీసీలు ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ లు చాపల ఉమాదేవి, ఎలిశాల స్వరూప, గోపిదాస్ ఏడుకొండలు, లావుడియా రాంచందర్ సూదిరెడ్డి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) కర్లపల్లిలో ప్రధానోపాధ్యాయులు కల్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏఎన్ఎం ఆదిలక్ష్మి, డిప్యూటీ వార్డెన్ బి.బాలు స్కూల్. కెప్టెన్. బి అరవింద్, స్కూల్ వైస్ కెప్టెన్ ఆర్ రణదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్: మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో సోమవారం మహాత్మా గాంధీ జయంతిని నిర్వహించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. కుదురుపల్లి కొత్త గూడెంలో అంగన్వాడీ సెంటర్ ప్రారంభించాలని, ప్లాస్టిక్ నివారణ , క్రీడా ప్రాంగణం పూర్తి చేయాలని చర్చించారు. కుదురుపల్లి కొత్త గూడెం దగ్గర బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని అన్నారు.కుదురుపల్లి సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య, గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్ గోగుల లక్ష్మన్, వార్డ్ సభ్యులు గోగుల వెంకటేష్, మంచినీళ్ల రాజబాపు, రత్నం నాగరాజు, గోగుల రాజగోపాల్, గోగుల సడవలి, తదితరులు పాల్గొన్నారు

మహదేవ్‌పూర్: మహదేవ్‌పూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్ అధ్వర్యంలో సోమవారం మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. జెడ్పీటీసీ అరుణ శ్రీనివాస్, ఎంపీపీ రాణి భాయ్, మండల ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అస్రార్ ఖురేషి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇర్షాద్, మహాదేవపూర్ పట్టణ యూత్ అధ్యక్షులు నయీమోద్దీన్, సీనియర్ నాయకులు వామన్ రావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్: మండల కేంద్రంలోని చౌకీదార్ చౌరస్తాలో ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ స్వాతంత్ర్య భారతావనికి చేసిన సేవలను కొనియాడారు. గాంధీజీ చూపిన మార్గంలో నడిచి వారి కలలు సాకారం చేయడమే భారతజాతి కర్తవ్యం కావాలని వక్తలు కొనియాడారు. ఎంపీపీ బి రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచ్ శ్రీపతి బాపు, వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కలికోట దేవేందర్, పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు నర్సేన కష్ణమూర్తి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీధర్, పంచాయతీ స్థాయి సంఘం కన్వీనర్ లింగాల రామయ్య, ఆర్య వైశ్య పెద్దలు కలికోట ధనంజయ్, వరప్రసాద్, సుధాకర్, వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మెన్ ఎనమాంద్ర వామన్ రావు, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ గుడాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు: మహాత్మ గాంధీ జయంతిని వాసవి క్లబ్,ఎన్ హెచ్ ఆర్సీ (జాతీయ మానవ హక్కుల మండలి) ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో గాంధీజీ విగ్రహనికి పూలమాలలు వేస నివాళుర్పించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు కుక్కడపు అశోక్, కుక్కడపు వెంకటేశ్వర్లు, కోడిమ్యాల బాస్కర్,బెజగం సతీష్, ఒల్లాల రమేష్,ప్రసాద్,రేపాల హరీష్,యంసాని రమేష్, కష్ణ, లింగమూర్తి, శ్రీదర్, జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ పాల్గొన్నారు.



గణపురం: చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ లో గాంధీ జయంతి దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగపేట: మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ ఆలేటి సుదర్శన్ మహాత్ముని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామ కూడలిలోని గాంధీ విగ్రహానికి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమీషన్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

మహాముత్తారం: మహా ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి అధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళా మండల అధ్యక్షురాలు జాడి కీర్తి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, మహా ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమళ్ళ రాజయ్య, ఉపసర్పంచ్ వేముల మధుకర్ పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ అద్భుతమైన పథకాలు అమలుచేస్తున్నారు : జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ- ములుగు

నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారధ్యంలో అద్భుతమైన పథ కాలు అమలుచేస్తున్నారని జడ్పీచైర్మన్,ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం ములుగు మండల పరిధిలో జగ్గన్న పేట గ్రామంలో మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన 200మంది బీఆర్ఎస్ లో చేరారు. వారికి తెలంగాణ రాష్ట్ర రెడ్ కో చైర్మన్ ఎరువా సతీశ్ రెడ్డితో కలిసి బడే నాగజ్యోతి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ కుమారుడు అజ్మీరా ధరమ్ సింగ్‌నాయక్‌ను బీఆర్ఎస్ శ్రేణులతో కలిశారు. అనంతరం ఆమె మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ వైపు పరుగు లుపెడు తున్నారన్నారు.పార్టీలో చేరిన వారికి పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు పభుత్వ పథకాలు, సంక్షేమం చూసి తట్టుకోలేక అధికార పార్టీపై అసత్య ఆరోప ణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని వివరించారు. గ్రామాభివద్ధిలో అందరూ భాగ స్వాములు కావాలని, భవిష్యత్‌లో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపో తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంధాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,అది రెడ్డి,రమేష్,యువకులు, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



తాడ్వాయి మండలాన్ని నూతన రెవెన్యూడివిజన్ ఏటూర్ నాగారంలో కలపాలి : మండల జేసీ

మండల జేఏసీ డిమాండ్

నవతెలంగాణ -తాడ్వాయి

సమ్మక్క, సారలమ్మ తాడ్వాయి మండలాన్ని, నూతనంగా ఏర్పడే ఏటూర్ నాగారం రెవెన్యూ డివిజన్‌లో కలపాలని సమ్మక్క సారక్క తాడ్వాయి మండలం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మోకాలు నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మోకాళ్ళ నారాయణ మాట్లాడుతూ సమ్మక్క- సారమ్మ తాడ్వాయి మండలం ఏటూర్ నాగారం, ఐటిడిఏ కి దగ్గరగా ఉంటుందని, మండలంలో ఉన్నటు ప్రజల సమస్యల పరిష్కారం కొరకు, అభివృద్ధి కొరకు, పరిపాలన సౌలభ్యంగా ఉండాలంటే ఏటూర్‌నాగారం రెవిన్యూ డివిజన్లఓ కలపాలని కోరారు. సాధన ఉద్యమాల్లో మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయ కులు, విద్యార్థి యువజన సంఘ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజలు అంద రూ పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలోసమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం జేఏసీ కమిటీ కన్వీనర్లు ఇర్ప స్వామి, తాటి రామచందర్, కొర్నే బెల్లి గణేష్, కురుసం రవి, ఆలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీపై అవగాహన

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీపై ఆరోగ్యశ్రీ టీం లీడర్ అనిల్, ఆరోగ్య మిత్ర బాలరాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ లో రెండు లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు పెంచినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్ కార్డులకు ఆయుష్మాన్ భారత్ లో ఈ కేవైసీ చేయించుకున్న వారు ఈ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం లేదన్నారు. భూపాలపల్లి జిల్లాలో నాలుగు హాస్పిటల్స్ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. రోగులకు ఉచితంగా బస్సు పాస్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ అనూష రచన, సిబ్బంది సుజాత, సదయ్య, వేణు శ్రీలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : గాంధీ జయంతి పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలపై ఆరోగ్య శ్రీ టీం లీడర్ అనిల్ సోమవారం గ్రామసభ నిర్వహించి, అవగాహన కల్పించారు. అనంతరం లబ్దిదారుల వివరాలను వెల్లడించారు. సర్పంచ్ సుంకరి సత్తయ్య పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఆరోగ్యమిత్రలు రాము, కోటేష్, ప్రజలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో ఆయుష్మాన్ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య శ్రీ పై అవగాహన సదస్సు జరిగింది. బుస్సాపూర్ సర్పంచ్ సింగం శ్రీలత అధ్యక్షతన ఈ సభ నిర్వహించారు. గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్ సింగం శ్రీలత ఉపసర్పంచ్ బేతి దేవేందర్‌రెడ్డి పూలమాలవేసి గాంధీజీ ఆశయాలను కొనసాగించాల న్నారు. ఆరోగ్య మిత్రలు కొండా రమేష్, కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఆధార్ కార్డు కార్డు ఆధార్ లింక్ ఉన్న మొబైల్ ను తమ వెంట మీసేవ వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 1336 హాస్పిటల్ లు ఆయుష్మాన్ భారత్ లో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భేటీ దేవేందర్ రెడ్డి, అశోక్ పంచాయతీ కార్యదర్శి, వార్డ్ మెంబర్లు , ఆరోగ్యశ్రీ బెనిఫిషర్లు పాల్గొన్నారు

కోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రమోషన్లు ఇవ్వాలి : తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్

నవతెలంగాణ-ములుగు

జిఓ నెం 15 ద్వారా స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్గ్రేడ్ చేసిన 10479 భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు హైకోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత షెడ్యూల్‌లోనే ప్రమోషన్లు కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సర్వీసు నిబంధనలు సవరించకుండా, నూతన సర్వీసు నిబంధనలు రూపొందించకుండా భాషాపండితులకు న్యాయం జరగదని అన్నారు. ప్రభుత్వ ప్రయోజనాల కోసం ముందుచూపు లేకుండా హడావుడిగా 2017లో ఒకసారి, 2019లో మరోసారి అప్ గ్రేడ్ చేసిన ఫలితంగా న్యాయవివాదం ఏర్పడిందని అన్నారు. సమస్యల పరిష్కారానికి ఆరేండ్లు పట్టిం దన్నారు. త్వరలోనే బదిలీలు, పదోన్నతులు చేపడతామని మౌఖికంగా హామీ ఇచ్చిన అధికారులు షెడ్యూల్ విడుదల చేయకుండ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 4న చలో సంక్షేమ భవన్‌కు సంఘాలకు అతీతంగా అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

రూ.100 కోట్ల నిధులతో అత్యాధునిక బస్టాండ్ నిర్మాణం



నవతెలంగాణ-హనుమకొండ

రూ.100 కోట్ల నిధులతో హనుమకొండ బస్టాండ్‌ను అత్యాధునిక వసతులతో నిర్మించనున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్, పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. జిల్లా, ఆర్టీసీ ఉన్నతాధికారులతో ఆయన సోమవారం సాయంత్రం హనుమకొండ బస్టాండ్‌ను పరిశీలించారు. ఈనెల 6న కేటీఆర్ పర్యటన నేపథ్యంలో బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. 35ప్లాట్‌ఫార్మ్, జీప్లస్ 2 అంతస్తులు అత్యాధునిక వసతులతో బస్టాండ్ నిర్మించనున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర రాజు యాదవ్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, కమిషనర్, ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో రూ.40వేల అక్రమ మద్యం పట్టివేత



నవతెలంగాణ-హసన్‌పర్తి

గాంధీ జయంతి సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్ షాప్ పై హసన్ పర్తి ఎస్సై రాజు దాడిచేసి రూ.40 వేల అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఇన్ స్పెక్టర్ కథనం ప్రకారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం గాంధీజయంతి సందర్భంగా మద్యం అమ్మకాలు నిషేధించడం అమలులో ఉన్నాయి. అయితే నిబంధనలకు విరుద్ధంగా అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున హసన్ పర్తికి చెందిన పెద్దమ్మ రాధ అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా ఆమె దగ్గర నుండి రూ.40 వేల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు







నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎంజిఎం ఆసుపత్రి అవరణలోని గాంధీ విగ్రహానికి సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓలు మురళీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.వరంగల్ ,హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాల్లో డీఎంహెచ్‌ఓలు డాక్టర్ కాజీపేట వెంకట రమణ, డాక్టర్ సాంబశివరావులు గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కాశిబుగ్గ : మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. కాశిబుగ్గలోని శివాలయం వద్ద గొల్లెల రవి ఆధ్వర్యంలో జరిగిన మహాత్మా గాంధీ జయంతి వేడుకలకు హాజరైన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నాయకులు ఎంబాడి రవీందర్, మహమ్మద్ ఆయుబ్, జన్ను రవి తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో దాసరి రాజేష్ దాసి రాందేవ్ కిన్నెర రవి, సుధాకర్, ఆదామ్, దినేష్ తాజామూర్ శ్రావణ్ సారంగం రవి వీరన్న భాషా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 20 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, పద్మశాలి కుల సంఘ బాంధవ్యుడు బీసీ హక్కుల జిల్లా కార్యదర్శి బేతి రాజు, పి.గోపికృష్ణ, విన్నకోట గౌరీశంకర్, కే.సాంబరాజు, బుర్రి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

19వ డివిజన్‌లో....

బీఆర్ఎస్ నాయకుడు, ఎరుకల కుల పరిరక్షణ సంఘం జిల్లా కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది పల్లంకొండ హరికుమార్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బేతి రాజు, గోపికృష్ణ, గౌరీ శంకర్, సాంబరాజు, బుర్ర అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య మిత్ర బృందం ఆధ్వర్యంలో కాశిబుగ్గలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్వర్, డాక్టర్ రవీందర్, బాలరాజు, ఆంజనేయులు, సురేష్, సుధాకర్, మనోహర్, రాజు పాల్గొన్నారు. బిజెపిరాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో-పరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాశీబుగ్గలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపి, ఆనంద్, కృష్ణ కిషోర్, మార్టిన్ లూథర్, వెంకట్ గౌడ్, అమరీష్, నాగరాజు, సతీష్, పాషా, రవి, ప్రకాష్, కృష్ణ, శ్రీకాంత్, కిషన్, వినీత్, రమేష్ పాల్గొన్నారు.

పర్వతగిరి : ప్రతీ ఒక్కరూ మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలి అని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ అన్నారు. మండలం లోని వడ్లకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా సోమవారం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య పంచాయతీ కార్యదర్శి సునీల్, వార్డు సభ్యులు మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత మరియు గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అలాగే మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వరరావు గాంధీజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగు జనార్ధన్,ఎంపిటిసి మాడుగుల రాజు, బీ ఆర్ ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రంగు కుమార్,పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డు సభ్యులు నాగుల బాబు, ఏఎన్ఎం సామ్రాజ్యం,బొట్ల శ్రీకాంత్,చిన్నపెల్లి అజయ్,ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : గాంధీ జయంతిని పురస్కరించుకుని గంగదేవిపల్లిలో ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సిరిసే శ్రీకాంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. జాతిపితకు నివాళులు. వరంగల్ మహానగర పరిధిలోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కెయూ దూరవిద్య కో ఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ ఆయనతో పాటు అధ్యాపకులు ప్రణయ్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : జాతిపిత, మహాత్మ గాంధీ 154వ జయంతి సందర్భంగా నెక్కొండ మండలంలో గ్రామపంచాయతీలు, పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా నెక్కొండలోని గాంధీ విగ్రహంకు బీఆర్ఎస్, ఆర్యవైశ్య సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ చైర్మన్ మారం రాము, కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, చల్లా చెన్నకేశవ రెడ్డి, తాటిపెల్లి శివకుమార్, గుంటుక సోమయ్య దేవనబోయిన వీరభద్రం, చల్లా కిషన్ రెడ్డి, గరికపాటి కష్టారావు, తోట సాంబయ్య, బొడ్డుపెల్లి రాజు, మైదం రాజు, గంద్రకోటి నరేందర్ , ఈదునూరి శ్రీనాథ్, పోలిశెట్టి చరణ్, తదితరులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్వరీష్ రెడ్డి, రఘు, శివకుమార్, రాము, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. గ్రామపంచాయతీల్లో సర్పంచ్లు యమున రంజిత్ రెడ్డి, అనంతలక్ష్మి రవి, పూర్ణ, సర్పంచ్ శ్రీలత ప్రసాద్, రజిత, కుమార్, ఫకీర్, శ్రీధర్, సొసైటీ చైర్మన్ సంపత్ రావు,ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు శ్రీనివాస్, ఉప సర్పంచులు, గ్రామాపార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి :గాంధీజీ ఆశయ సాధనకు యువత పాటుపడాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెలిశోజు కేదారి అన్నారు. మండలంలోని సీతంపేటలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు సోమోజు వేదమూర్తి ఆదేశాల మేరకు గాంధీజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు సోమోజు వేదమూర్తి, ప్రధాన కార్యదర్శి వెలిశోజు కేదారి, గన్నోజు రవీందర్, వెలిశోజు రాజన్న క్రిష్టాది రాజు, క్రిష్టాది రమేష్, క్రిష్టాది రాజేష్, క్రిష్టాది శ్రీకాంత్, క్రిష్టాది రాజు, క్రిష్టాది సురేష్, క్రిష్టాది శ్రీకాంత్, వెలిశోజు గణపతి, పొన్నోజు సారంగపాణి, వెలిశోజు వీరాచారి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పలివెల్పుల గ్రామంలోని లార్డ్ వద్ధాశ్రమం నందు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పలువేల్పు గ్రామ రజక సంక్షేమ సంఘం సభ్యులు మహాత్మా గాంధి154వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీకటి గురు రాజు పలివెల్పుల గ్రామంలోని లార్డ్ వద్ధాశ్రమం నందు గల అనాద వద్దులకు బట్టల పంపిణీ చేయాలనీ ఈ కార్య క్రమానికి కేయుసి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరై దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీకటి శివరాజ్, రవీందర్, కుమారస్వామి, కమలాకర్, సురేష్,రాకేష్,సతీష్, శ్రీధర్, ప్రసాద్,శివకుమార్,రాజు, దినేష్,భాస్కర్,భరత్,భీమ్ రాజ్, వీరేందర్,మధు,సురేష్ గోపరాజు రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో....

సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో మహాత్మా గాంధీ 154 జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ నివాళులర్పించారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో....

జాతిపిత మహాత్మా గాంధీజీ, భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రిజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి నేతల చిత్రపటాలకు పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్పనాయకుడు.అహింసాయుత మార్గంలోనే ఆయన సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటిన మహాత్ముడు గాంధీజీ ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణంలో పునరంకితం కావటానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు.లాల్ బహదూర్ శాస్త్రి బలమైన దేశాన్ని నిర్మించడానికి స్తంభాలుగా స్వీయ-పోషణ మరియు స్వావలంబన ఆవశ్యకతను గుర్తిస్తూ 'జై జవాన్ జై కిసాన్' నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాడు, తీవ్రమైన ఆహార కొరతను అధిగమించడానికి, దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించాలని శాస్త్రి నిపుణులను కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కో - ఆర్డి నేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా కూర వెంకట్, జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి జనార్ధన్ గౌడ్, ఎదులాపురం లక్ష్మణ్, మంద రాకేష్, ఎర్ర మహేందర్, డివిజన్ అధ్యక్షులు ఎస్.కుమార్ యాదవ్, ఏ.శివాజీ, కొండా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

5వ డివిజన్‌లో...

వరంగల్ పశ్చిమ యువజన కాంగ్రెస్ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ లో యూత్ భవన్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో ఘన నివాళులు అర్పించిన 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, కోడిపాక గణేష్ కుమార్, గాండ్ల స్రవంతి, ముప్పిడి శ్రవణ్ కుమార్, గుత్తికొండసురేందర్, ప్రకాష్, వరుణ్, రాజు, మణి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు విమర్శించారు. మండల కేంద్రంలోని పాత పోలీస్‌స్టేషన్ దగ్గర మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం జి ఎస్ ఆర్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి గజ్జి ఐలయ్య, నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, చింతల రవిపాల్, నిమ్మల రమేష్, కట్టయ్య, రాజు, కుమారస్వామి, జంగారెడ్డి, ప్రపంచరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలో మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర గాంధీజీ 154వ జయంతి వేడుకలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంగుల మనోహర్ రెడ్డి, కుసుమ శరత్, మారపల్లి నందం, మామిడి అశోక్, సర్పంచ్ కందకట్ల రవి, ఉపసర్పంచ్ సుమన్, నాయకులు రాజేందర్, చంద్రమౌళి, బిక్షపతి, శంకరాచారి, పాపయ్య, కుమారస్వామి, రవి, గణేష్, పంచాయతీ కార్యదర్శి రత్నాకర్‌లు పాల్గొన్నారు.

పోస్ట్ ఆఫీస్‌లో స్వచ్ఛత హి సేవ

మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ లో సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గంగిశెట్టి జీవన్‌రావు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది రాజనర్సు, చంద్రమోహన్, రమాదేవి, బిపిఎం లు ఎల్లేష్, సాయి వర్షిత్, శివనాగు, అరుణ్ కుమార్, రవళి, లత, ప్రకాష్ పాల్గొన్నారు.

దామెర :ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఘనంగా గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా ఎంపీపీ శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్, గండు రామకృష్ణ, జాకీర్ఆలీ, దాడి మల్లయ్య, కల్పనా కృష్ణమూర్తి ,పొలం కృపాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.











రూ.1.55 కోట్ల పనులకు ఎమ్మెల్యే చల్లా శంకుస్థాపన



నవతెలంగాణ-నడికుడ

మండలంలోని కౌకొండలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో రూ.1.55కోట్లతో కౌకొండ గ్రామం నుంచి నర్సింహులపల్లి (వయా ఒర్రెబాట) నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ 60 ఏళ్ల పాలించి రాష్ట్రాన్ని అంధకారం చేసిందని, సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో వెలుగులు నింపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలించే రాష్ట్రాలలో ఏ పథకాలు అమలు చేస్తున్నారు. చెప్పి గ్రామాలలో తిరగాలని మండిపడ్డారు. పక్క రాష్ట్రాల్లో రైతుల గు రించి పట్టించుకునే నాథుడేలేడని, దీంతో వారు తెలంగాణకు వచ్చి పంట ను అమ్ముకుంటున్నారని గుర్తు చేశారు. గ్రామాలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులను గ్రామాల్లో గ్రామస్తులు సరైన రీతిలో బుద్ధి చెప్పాలని కో రారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రమేష్, ఎంపిటిసి మేకుల సతీష్, రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, ఎంపీపీ మచ్చా అన సూర్య రవీందర్, జెడ్పీటీసీ కోడపాక సుమలత కరుణాకర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతి రెడ్డి, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సింగరాజుపల్లిలో....

దామెర : మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో సోమవారం పర్యటించారు. సింగరాజు పల్లి గ్రామం నుండి హరిచంద్రనాయక్ తండా వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులకు రూపాయలు మూడు కోట్ల నాలుగు లక్షలతో నిర్మించుటకు ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వంలోని అన్నివర్గాల వారు అభివద్ధి చెందుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని గ్రామాలలో రోడ్డు పనులుపూర్తి అయ్యాయని అన్నారు. కొన్ని గ్రామాల్లో మిగిలి ఉన్న వాటిని సైతం పూర్తి చేస్తామని అన్నారు. గ్రామాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మవద్దని వారు పద్ధతి మార్చుకొని జరుగుతున్న అభివద్ధికి సహకరించాలని అన్నారు. మోడీఅంటే నమ్మించి మోసం చేసేవాడేనని ప్రజలందరికీ తెలుసు తెలిపారు .దేశవ్యా ప్తంగా ఉన్న ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పుల రజిత, ఎంపీపీ కాగితాల శంకర్, జడ్పిటిసి కల్పనా కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ ,మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, దాడి మల్లయ్య తదితర నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి సిద్ధమైన బీఆర్ఎస్ రథం

పర్వతగిరి : మండల కేంద్రంలోని చౌరస్తా సర్కిల్‌లో సోమవారం సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర్‌రావు ఎన్నికల ప్రచారరథం వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ మాడుగుల రా జు, ఉపస ర్పంచ్ రంగుజనార్దన్, సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి బానోత్ వెంక న్ననాయక్, మండల అధ్యక్షులు రంగుకుమార్, మెరు గు వెంకన్న, బోట్ల శ్రీకాంత్, చిన్నపెల్లి అజయ్, బీఆర్ఎస్ కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

మండల కేంద్రానికి చెందిన నీరటి ఇస్తారి సోమవారం మృతి చెందగా వారి కుటుంబసభ్యులను సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు పరామర్శించారు.

యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

- కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య



నవతెలంగాణ-హసన్‌పర్తి

యువత సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య పిలుపునిచ్చారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధి పలివేల్పుల లార్డ్ వృద్ధాశ్రమంలో రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీకటి గురురాజు ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి.రంగనాథ్ సూచనల మేరకు పోలీసులు చట్టపరమైన కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలలో పాల్గొని యువతను చైతన్యవంతులను చేస్తున్నట్లు తెలిపారు. గాం ధీజీ కలలు కన్న స్వరాజ్య స్థాపనకు యువత ముందుకు రావాలన్నారు. యువత స్వచ్ఛందంగా సామాజిక సేవలో పాల్గొని తమవంతు భాద్యతలు నిర్వర్తించి సమాజంలో ఆదర్శంగా నిలవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తల్లి తండ్రులను గౌరవించాలని, ఉన్నత విద్యలను అందిపుచ్చుకొని వివిధ రంగాలలో రానించాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. యువకులు విద్యార్థులు సామాజిక సేవలో ముందుండాలని, గాంధీ కళలను సాకారం చేయాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం ప్రతినిధులు చీకటి శివరాజ్, రవీందర్, కుమారస్వామి, కమలాకర్, సురేష్, రాకేష్,సతీష్, శ్రీధర్, ప్రసాద్, శివకుమార్, రాజు, దినేష్, భాస్కర్, భరత్, భీమ్ రాజ్, వీరేందర్, మధు, సురేష్ గోపరాజు రాజు, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో సీఎం కేసీఆర్ విఫలం

నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించడం లేదన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నీరుగార్చుతున్నారని, మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణను ఐదు లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో 72 వేల కోట్ల నిధులను ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీకి కేటాయించారని, ఇందిరమ్మ ఇల్లు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం, ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు, ఉచిత కరెంటు అందించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. రాహుల్ గాంధీ ప్రకటించిన రైతు డిక్లరేషన్, ప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ హామీలను రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌రాష్ట్రంలో, దేశంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లో అమలు చేస్తారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో లబ్ది పొందడానికి ఎమ్మెల్యేలు కుల సంఘాలు, మహిళా సంఘాలకు కమ్యూనిటీ హాల్ పేరుతో ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు వేసిన శిలాఫలకాలే నేటికీ దర్శనమిస్తున్నాయని, పనులు ప్రారంభం కాలేదని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో అధికారపార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు దూదిపాల బుచ్చిరెడ్డి, గజ్జి ఐలయ్య చిందం రవి, మారపల్లి రవీందర్, కట్టయ్య, రాజు, రాజేందర్, కుమారస్వామి, ప్రభాకర్, రమేష్, మార్కండేయ, వలి హైదర్, జంగారెడ్డి, ప్రపంచరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 2వేల రూపాయల వేతనాన్ని తక్షణమే అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మె సోమవారం ఐదో రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థకు అప్పగించ వద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మ, విజయలక్ష్మి, మల్లేశ్వరి, రేణుక, రమాదేవి, జయమ్మ, పార్వతీ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన,యూనివర్సిటీ,పసుపు బోర్డు మంజూరీపై హర్షం

నవతెలంగాణ-తొర్రూరు

ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం పాలమూరు వేదికగా జరిగిన బహిరంగ సభలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సఫలం చేస్తూ ములుగులో గిరిజన యూనివర్సిటీ, నిజామాబాద్ కేంద్రంగా అంతర్జాతీయ పసుపు బోర్డు మంజూరీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం తొర్రూర్‌లో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బిజెపి గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు పెదగాని సోమయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, 15 వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, అలిసేరి రవిబాబు,సైండ్ల రాజేష్, జలగం రవి,గట్ల భరత్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ, కొండ యాకన్నగౌడ్, గుండా సురేష్,డి శ్రీరాం, వరుణ్, మధు, హరీష్, గణేష్, సురేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి టౌన్ బీఆర్ఎస్ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి టౌన్ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ యూత్, సోషల్ మీడియా నూతన అడ్ హక్ కమిటీలను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇనుగుర్తి మండల యూత్, సోషల్ మీడియా ఇంచార్జి దార్ల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, కేసముద్రం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, ఉపసర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్ ల సూచనల మేరకు ఎన్నికల సమన్వయకర్తలు కూటికంటి మధు, వేముల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నూతన అడ్ హక్ కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో యూత్ అధ్యక్షుడిగా పెండ్లి మహేందర్, ఉపాధ్యక్షుడిగా బేతమల్ల మనోజ్, ప్రధాన కార్యదర్శిగా బూర రాజేష్, కోశాధికారిగా జక్కుల విజేందర్, సహాయ కార్యదర్శిగా చీదురు రాము, ప్రచార కార్యదర్శిగా గోపాదాస్ కృష్ణలు ఎన్నికయ్యారు. సోషల్ మీడియా కన్వీనర్లుగా బూర రజినీకాంత్, ఎలమద్రి ప్రభాకర్, పసునూరి శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రాబోవు సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం, మహబూబాబాద్ ఎమ్మెల్యేగా బానోత్ శంకరన్న హ్యాట్రిక్ విజయం కోసం శ్రమించాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎన్నికైన వారికి భాస్కర్ సూచించారు.

కుల నిర్మూలనకై కేవీపీఎస్ పోరాటం

నవతెలంగాణ-తొర్రూరు

గత 25 ఏళ్లుగా కుల నిర్మూలనకై పోరాటం చేస్తున్న సంఘం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అని కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి దోనుక దర్గయ్య అన్నారు. సోమవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కెవిపిఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్గయ్య మాట్లాడారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నిరంతర పోరాటం చేసి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత కెవిపిఎస్‌దే అని అన్నారు. సంఘం ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు ఎస్సీ, ఎస్టీల కోసమే నిరంతర పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం కెవిపిఎస్ అని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో కులాంతర వివాహాలను ప్రోత్సహించి జిల్లాలో ఎన్నో వివాహాలు చేసిన ఘనత కెవిపిఎస్‌దే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు గూడెల్లి నారాయణ, తిమ్మిడి రవి, మంగళపల్లి రామచంద్రు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మదనతుర్తి గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్ జవాను మొగిలి సుధాకర్ ఇటీవల అకాల మరణం చెందడం వల్ల మొగిలి సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం 10000 రూపాయలు, బియ్యం, పప్పులు, కూరగాయలు, చింత పండు, నూనె ఇతరత్రా వస్తువులు సర్పంచ్ కొమ్ము అనిల్ ఆధ్వర్యంలో పారా మిలటరీ జవానులు, బిఎస్ఎఫ్ జవాను భాస్కర్ అందించారు. సోమవారం మృతి చెందిన కుటుంబాన్ని సందర్శించి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలను కాపాడే ఒక జవాను మృతి చెందడం బాధాకరమన్నారు. మన కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని తెలిపారు. ఆయన కుటుంబానికి మా వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపగాని యాకయ్య, పయ్యావుల భిక్షం, పంచాయతీ కారోబార్ శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఒడి ప్రేమ శరణాలయంలో జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లా పెద్ద ముప్పారం గ్రామంలో అమ్మ ఒడి ప్రేమ శరణాలయము (ఆశ్రమము) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ ఆశ్రమానికి సోమవారం ఇనుగుర్తి గ్రామానికి చెందిన ఇసంపెల్లి జానీ పుట్టినరోజు సందర్భంగా ఆర్థిక సహాయం, బియ్యం, నిత్యవసర సరుకులు వితరణగా అందజేసి వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం జరుపుకునే పుట్టినరోజు వేడుకలు ఇదే ఆశ్రమానికి వచ్చి జరుపుకుంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుజ్జునూరి మణిరత్నం, తమ్మడపెల్లి అశోక్, దోనుక నాగేష్, గుజ్జు నూరి సాయికుమార్, తమ్మడపెల్లి విష్ణు, గబ్బెటి సురేష్, లింగాడపు రాజేష్, స్నేహితులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజెయు) జిల్లా నాయకులు షేక్ బుడాన్, రావూరి ప్రశాంత్‌లు డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను పునరుద్దరించాలని సోమవారం స్థానిక గాంధీ పార్క్‌లో ఉన్న గాంధీ విగ్రహ వద్ద జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా, మండల నాయకులు టి.రాము, టి.కొండల్ రావు,ఎన్.శ్రీనివాస్, ఆర్.శంకర్, ఎమ్‌డి జాన్‌ఖాన్, డి.సతీష్, కె.కృష్ణ కుమార్, బి.రవి శంకర్, కె.ఈశ్వర్ లింగ, వజ్రం, యం.శ్రీ కాంత్, తరుణ్, కిషన్, పి.సురేందర్, పి.వినయ్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంరూరల్ : జర్నలిస్టుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండి సంపత్ కుమార్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేసముద్రం గాంధీ సెంటర్‌లో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు, బండారు మధు, శాగంటి శ్రీనివాస్, పిన్ని రాము, కొత్తపల్లి రాములు, వల్లాల కాశీనాథ్, వేల్పుల రేవంత్ యాదవ్, బనిశెట్టి వెంకటేశ్, కందుకూరి ఉప్పలయ్య, మారెపాక జగన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మద్దతు..

తమ సమస్యలను పరిష్కరించాలని జర్నలిస్టులు చేస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమానికి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ తమ మద్దతును తెలియజేసింది. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు గుగులోతు దస్రూ నాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు డబుల్ బెడ్ రూం ఇండ్లు, రైల్వే పాస్ రాయితీ, ఇళ్ల స్థలాలతో పాటు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, నాయకులు రావుల మురళి, వసంతరావు, బండారు దయాకర్, మల్యూర్, రషీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.ు

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత...

మహబూబాబాద్ : జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2ని జర్నలిస్టుల డిమాండ్ డేగా నిర్వహిస్తున్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలంటూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, టీయూడబ్ల్యూజె రాష్ట్రకమిటీ పిలుపు మేరకు మహ బూబాబాద్ జిల్లా కమిటి ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆందోళన, నిరసన కార్యక్రమాన్ని చేపట్టి గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గందశిరి రవి, సహాయ కార్యదర్శి లచ్చన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, కోశాధికారి చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, తిరుమల రావు, కార్యవర్గ సభ్యులు వేణు, అశోక్, షానవాజ్, శ్రీను, నాగరాజు, శ్రీకుమార్ నాయక్, బోడపట్ల వెంకన్న, ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు. జర్నలిస్టుల కు ఆర్యవైశ్యులు మద్దతు తెలిపారు.

నరసింహులపేట : జర్నలిస్టుల హక్కులను కాలరాస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భావ ప్రకటన స్వేచ్ఛపై తమ నిరంకుశత్వాన్ని కొనసాగిస్తున్నాయని టీయూడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు చిమ్ముల సాయిరెడ్డి, నరసింహులపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండూత్తిని రవికుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఐజెయు జాతీయ కమిటీ ఆగస్టు 26, 27 తేదీలలో పాట్నాలో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం నరసింహులపేట మండల కేంద్రంలో అక్టోబర్ 2ను డిమాండ్స్ డేగా పరిగణించి నిరసన వ్యక్తం చేసి, మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సిహెచ్.శ్రీనివాస్, సిలువేరు ఉపేందర్, కల్లెడ మధు, రేఖ ఉపేందర్, చిదిమిళ్ల గణేష్, నిమ్మల నరేష్, గుగులోతు రమేష్, బానోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని, తీసుకురావాలని ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, దౌర్జన్యాలను అరికట్టాలని టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య అన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2 ని జర్నలిస్టుల డిమాండ్ "డే "గా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మండల అధ్యక్షులు సత్తార్ పాషా అధ్యక్షత వహించగా, జిల్లా ఉపాధ్యక్షుడు గందశిరి రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి రాజేష్,కోశాధికారి చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, తిరుమల రావు, కార్యవర్గ సభ్యులు వేణు,అశోక్, షానవాజ్, శ్రీను,నాగరాజు,శ్రీకుమార్ నాయక్, బోడపట్ల వెంకన్న ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు. జర్నలిస్టుల కు ఆర్యవైశ్యులు మద్దతు తెలిపారు.

అంగన్వాడీ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వసుల స్వరూప అన్నారు. సోమవారం మండల పరిధిలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో అంగన్వాడీ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గ్రామంలోని గాంధీ విగ్రహానికి అందజేశారు. ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో పని చేస్తున్నామని, కనీస వేతనం రూ. 26వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంజుల, రూబీ, రేణుక, అంబిక, మమత, యాదమ్మ, యాకలక్ష్మీ, ఎల్లమ్మ ఐలమ్మ, ఐలమ్మ, శోభ తది తరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చేపూరి వినోద్, చిరంజీవి తల్లి చేపూరి సుగుణ మరణించగా, సోమవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇంచార్జి సింగపురం ఇందిరా కుమారుడు ఇమ్మాన్యేల్ రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నక్క పాపయ్య, యూత్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నలిమెల ఏలియా, వెంకటేశ్వర్లు, సింగపురం సమ్మయ్య ముప్పిడి శ్రీను, రామ్‌చందర్ పాల్గొన్నారు.



గులాబీ జెండా ఎగరేసేందుకు సహరించాలి

మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



పార్టీ శ్రేణులంతా, ఏకతాటిపై కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మార్గదర్శకత్వంలో సమన్వయంతో పని చేయాలని, చిన్నచిన్న ప్రలోభాలకు లోనవ్వకుండా కలుపుకొని పోయి రానున్న రోజుల్లో నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగరవేసేందుకు సహకరించాలని, ఎమ్మెల్యేగా తనపై కూడా ఎంతో బాధ్యత ఉందని, దళిత బంధు, గృహ లక్ష్మి పథకంలో లబ్ధిదారుల నివేదిక ప్రభుత్వం వద్ద ఉన్నదని, పార్టీకి మేలు జరిగి, రానున్న ఎన్నికల్లో గెలుపు రావాలంటే ఎవ్వరూ కూడా అడ్డుకోవద్దని రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తానే ఒక్కడిగా గ్రామ, మండల పరిధి పార్టీ, ప్రజా ప్రతినిధుల గెలుపుకు అందరినీ కలుపుకొని పనిచేశానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు అవకాశం వచ్చినప్పుడు మాజీ పార్టీ,ప్రజా ప్రతినిధులు కలుపుకుని కడియం శ్రీహరిని కలుపుకున్న తర్వాతే ఆశీర్వాదం, సహకారం అవసరమని ఎన్నికల ప్రచారం నిర్వహించానని పేర్కొన్నారు. ఒకే గొడుగు నీడలో, ఒకే పార్టీ నియమ నిబంధనలు పాటించవలసిన అవసరమని, ఎంతటి వారైనా ఉల్లంఘిస్తే పార్టీ వ్యతిరేకతకు పాల్పడినట్లేనని అన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే సుపీరియరని అన్నారు. పార్టీ, ప్రజా ప్రతినిధులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదని, ఏదో అనుకొనితీరుగా కలిసినంత మాత్రాన మరోలా భావించవద్దని అన్నారు. తానెప్పుడూ పార్టీని వ్యతిరేకించలేదని, ఎక్కడికెళ్లినా తప్పు పట్టనని కష్ట సాధింపులకు పాల్పడనని అందరికీ తెలుసు కాబట్టే, పార్టీ శ్రేణులను సమన్వయ పరిచిన తర్వాత కలిసి పని చేస్తే అందరికి బాగుంటుందని అన్నారు. తన ప్యాక్టరీలో తయారైన నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానని అన్నారు. అందరం ఒకే పార్టీలో ఉన్నామని, నాడు కేటీఆర్ తనకే ఎమ్మెల్యే టిక్కెట్టు వస్తుందని, తర్వాత పరిణామాలతో ఎమ్మెల్సీ, ఎంపి నా కోరిక మేరకు ఇస్తానని చెప్పడం జరిగిందని, అంతేగాక రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడుగా కూడా పనిచేయండని కేటీఆర్ స్వయంగా తెలిపినా, కార్యకర్తల, నాయకుల అభీష్టం మేరకు తిరస్కరించానని అన్నారు. దయచేసి కార్యకర్తల్లో గందరగోళం సృష్టించొద్దని, ఆరో తేదీన కేటీఆర్ పర్యటన అనంతరం తెలుతుందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి, ఫైర్ స్టేషన్, ఇతర అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని, దళిత బంధు, గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు అందించే ప్రక్రియలో ఇబ్బందులు పెడితే పార్టీకి, ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. సహకరించి మూడో సారి కేసీఆర్ సీఎం కావాలన్నా, నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలన్నా సంక్షేమ పథకాలను అడ్డుకుంటే ఇబ్బందులను ఎదుర్కొవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, డైరెక్టర్ రంగు హరీష్, జిల్లా నాయకులు ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మహేందర్ రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసి గన్ను నర్సింహులు, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, వారాల రమేష్, మహిళా నాయకులు పావని, రమ్య, ప్రసాద్, సంపత్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.